

7

ఆంధ్రజ్యోతి

ఉష్ణోగ్రత మంగళవారం గరిష్ఠం : 32.0 కనిష్ఠం : 23.0

ANDHRAJYOTHY

5

శ్రీ సత్యసాయి

జిల్లా వార్తలు

బుధవారం 6 ఆగస్టు 2025



పరిగిలో వర్షం

అనంతలో..



కరిగిన మేఘం

ఉమ్మడి జిల్లావ్యాప్తంగా వర్షాలు

సోమవారం అర్ధరాత్రి నుంచి మొదలు


ఖరీఫ్ రైతులకు ఉపశమనం

పుట్టపర్తి రూరల్/మడకశిర రూరల్, ఆగస్టు 5(ఆంధ్రజ్యోతి): ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సోమవారం రాత్రి వర్షం కురిసింది. అత్యధికంగా బెళుగుప్పలో 90.8 మి.మీటర్ల వర్షపాతం నమోదైంది. డి.హీరేహాళ్ 58.2, నార్పల 46.2, రాయదుర్గం 45.6, యల్లనూరు 39.2, కళ్యాణదుర్గం 32.2, ఉరవకొండ 30.2, యాడికి 28.4, కణేకల్లు 22.2. వజ్రకరూరు 22.4, పెద్దపప్పూరు, కుందుర్పి 20.6, విడపనకల్లు 16.2, బ్రహ్మసముద్రం 15.4, గుంతకల్లు 15.2, తాడిపత్రి 13.4, (మిగతా 6లో...)

చెరువు నిర్వాసిత రైతులకు తీపికబురు

పరిహారం పంపిణీకి ప్రభుత్వం చర్యలు

ఎమ్మెల్యే వినతికి స్పందించిన సీఎం చంద్రబాబు



రైతుల సమస్యను ముఖ్యమంత్రికి వివరిస్తున్న ఎమ్మెల్యే, మాజీ మంత్రి (ఫైల్)

బుక్కపట్నం, ఆగస్టు5(ఆంధ్రజ్యోతి): జిల్లాలో అతి పెద్దదైన బుక్కపట్నం చెరువు నిర్వాసిత రైతులకు పరిహారం పంపిణీకి ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. ఎమ్మెల్యే పల్లె సింధూరారెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ రెడ్డి.. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు సమర్పించిన వినతి మేరకు సీఎం కార్యాలయం సమస్య పరిష్కారానికి చర్యలు చేపడుతోంది. బుక్కపట్నం చెరువు ఉమ్మడి జిల్లాలోనే పెద్దది. గతంలో చెరువు పూర్తిగా నిండది కాదు. టీడీపీ హయాంలో హంద్రీనీవా కాలువ ద్వారా పూర్తిస్థాయిలో నింపారు. 0.77 టీఎంసీ నీరు నిల్వ చేయడంతో చెరువు భూమితోపాటు పక్కనున్న ప్రైవేటు భూములు కూడా మునిగాయి. దీంతో వాటిలో పంటలు పండించుకుంటూ జీవనం సాగిస్తున్న రైతులు రోడ్డున పడ్డారు. పరిహారం అందించి ఆదుకోవాలని గత వైసీపీ హయాంలో పాలకులు, ఉన్నతాధికారులకు పదేపదే వినతులు ఇచ్చారు. ఎవ్వరూ పట్టించుకున్న పాపానపోలేదు. దీంతో 150 రైతు కుటుంబాలు పొట్ట చేతపట్టుకుని, ఇతర ప్రాంతాలకు వలస వెళ్లాయి. పలువురు రైతులు ఆత్మహత్య కూడా చేసుకున్నారు. గతేడాది కూటమి ప్రభుత్వం కొలువుదీరాక సమస్యను రైతులు.. ఎమ్మెల్యే పల్లె సింధూరారెడ్డి దృష్టికి తెచ్చారు. స్పందించిన ఎమ్మెల్యే వెంటనే సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టారు. ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసి వినతిపత్రం అందజేశారు. స్పందించిన ముఖ్యమంత్రి సమస్య పరిష్కరించాలని సీఎంఓ ప్రధాన కార్యదర్శి ముద్దాడ రవిచంద్రకు సూచించారు. ఆ మేరకు నెల రోజుల్లోగా సమస్య పరిష్కరించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. పరిహారం పంపిణీకి ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన చర్యలు చేపడుతుండడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

వైసీపీ పాలనలో దగాపడ్డ రైతులు

అండగా నిలిచిన చంద్రబాబు

ఎమ్మెల్యే ఎంఎస్ రాజు

వెయ్యి ట్రాక్టర్లతో మడకశిరలో రైతుల ర్యాలీ



ట్రాక్టర్ తోలుతున్న ఎమ్మెల్యే ఎంఎస్ రాజు

మడకశిర టౌన్, ఆగస్టు 5(ఆంధ్రజ్యోతి): వైసీపీ పాలనలో రైతులు జగన్‌ను నమ్మి దగాపడ్డారని మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు అన్నారు. అలాంటి రైతన్నలకు సీఎం చంద్రబాబు అండగా నిలిచారని, వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చారని అన్నారు. అన్నదాత సుఖీభవ నిధులను రైతుల ఖాతాల్లో వేసినందుకు హర్షం వ్యక్తం చేస్తూ మడకశిరలో మంగళవారం వెయ్యి ట్రాక్టర్లతో భారీ ర్యాలీ నిర్వహించారు. మిట్టబండ ఆంజనేయస్వామి ఆలయం వద్ద నుంచి వాల్మీకి సర్కిల్ వరకు ర్యాలీ కొనసాగింది. టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుండుమల తిప్పేస్వామితో కలసి ఎమ్మెల్యే ఈ ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే విలేకరులతో మాట్లాడారు. జగన్ పాలనలో రైతులు పండించిన పంటలకు మద్దతు ధర లేదని అన్నారు. రూ.3 వేల కోట్లతో ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు చేస్తానని చెప్పి మోసగించారని అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన మాట ప్రకారం పంట దిగుబడులకు మద్దతు ధర కల్పించారని అన్నారు. 64 లక్షల టన్నుల ధాన్యాన్ని సేకరించి, 24 గంటలలోపు రైతుల ఖాతాలో డబ్బు జమ చేశారని అన్నారు. సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయలేరని విమర్శలు చేసిన వైసీపీ నేతలు కళ్లు తెరచి రైతులు, ప్రజల ఆనందాన్ని చూడాలని హితవు పలికారు. ఈ నెల 2న అన్నదాత సుఖీభవ, 7న చేనేత కార్మికులకు సాయం, 15న మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం అమలు చేస్తున్నామని తెలిపారు. ఇదే నెలలో లక్ష మందికి అదనంగా పింఛన్‌లు అందించామని అన్నారు. ర్యాలీలో పాల్గొన్న ప్రతి ట్రాక్టర్‌పై పోలవరం, అమరావతి, సోలార్ ప్రాజెక్ట్, పరిశ్రమలు, జాతీయ రహదారులు ఇలా ఈ ఏడాది పాలనలో జరిగిన అభివృద్ధి, అమలైన సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ బోర్డులు ఏర్పాటు చేశామని అన్నారు. చంద్రబాబు సారథ్యంలో రాష్ట్రం నభూతో న భవిష్యతి అన్న విధంగా అభివృద్ధిలో దూసుకుపోతోందని అన్నారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆధ్వర్యంలో ప్రతి గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణానికి రూ.25 కోట్ల వరకూ నిధులు ఇచ్చారని తెలిపారు. ప్రతి విద్యార్థికి తల్లికి వందనం అందించిన ఘనత చంద్రబాబు, నారా లోకేశ్‌దేనని అన్నారు. విద్యలో విప్లవాత్మక మార్పు తెచ్చారని అన్నారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్‌మూర్తి, మార్కెట్ యార్డు చైర్మన్ గురుమూర్తి, టీడీపీ మండల కన్వీనర్లు, సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

గోవా గవర్నర్‌ను కలిసిన ఎంపీ బీకే



గవర్నర్‌ను సత్కరిస్తున్న ఎంపీ బీకే పార్థసారథి

పెనుకొండ, ఆగస్టు 5(ఆంధ్రజ్యోతి): గోవా గవర్నర్‌గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన అశోక్ గజపతిరాజును హిందూపురం ఎంపీ బీకే పార్థసారథి ఢిల్లీలో కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి, శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కేంద్ర సహాయమంత్రి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



అలరించిన పంచముఖి హనుమాన్

పుట్టపర్తి, ఆగస్టు 5(ఆంధ్రజ్యోతి): సత్యసాయి యువత చేపట్టిన పంచముఖి హనుమాన్ డ్యాన్స్ డ్రామా భక్తులను అలరించింది. చండీఘర్, హరియాణా భక్తులు రెండో రోజు మంగళవారం కూడా సాయికుల్వంతు సభామండపంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. రాముడి బంటు ఆంజనేయుడి జీవిత చరిత్రపై యువత భక్తిపాటలు, సంగీత నృత్యంతో భక్తులకు ఆహ్లాదం కలిగించారు. అనంతరం సత్యసాయి మహాసమాధిని దర్శించుకున్నారు.

← నాటికలో దృశ్యం

పాత ఫోన్‌లో కొత్త యాప్‌లు..!

సక్రమంగా పనిచేయని ఫోన్లు

నెట్‌వర్క్ అందక ఇక్కట్లు

గంటల తరబడి యాప్‌లతో అంగన్‌వాడీల కుస్తీ

పని చేయట్లేదంటూ వాపసు

కొత్తవి ఇవ్వాలని డిమాండ్



7లో

ర(న)క్ష..!

రీసర్వేతో ప్రభుత్వ, ప్రైవేటు ఆస్తులకు రక్షణ

ఉమ్మడి జిల్లాలో 12 మున్సిపాలిటీల్లో శ్రీకారం

ప్రైవేటు, ప్రభుత్వ ఆస్తులపై రానున్న స్పష్టత

6లో

నాటుసారా తయారీని అరికట్టాలి: కలెక్టర్ చేతన్



నాటుసారా తయారీని అరికట్టాలని పోస్టర్లు విడుదల చేస్తున్న కలెక్టర్, అధికారులు

పుట్టపర్తి టౌన్, ఆగస్టు 5(ఆంధ్రజ్యోతి): జిల్లాలో నాటుసారా తయారీని అరికట్టాలని ఎక్సైజ్ అధికారులను కలెక్టర్ చేతన్ ఆదేశించారు. కలెక్టరేట్‌లో మంగళవారం నవోదయం 2.0 కార్యక్రమంలో భాగంగా నాటుసారా రహిత జిల్లాగా శ్రీసత్యసాయి జిల్లాను తీర్చిదిద్దడానికి కలెక్టర్ ఆధ్వర్యంలో ఎక్సైజ్ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో నాటుసారా తయారీని పూర్తిగా అరికట్టాలన్నారు. నాటుసారా తయారు చేసే ప్రాంతాల్లో అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి, నాటుసారా వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించాలన్నారు. ఇప్పటికే జిల్లాలోని 19 మండలాల్లోని 53 గ్రామాల్లో నాటుసారా తయారీ నుంచి ప్రజలకు విముక్తి కలిగించామన్నారు. ఎక్సైజ్, పోలీస్ శాఖలు సమన్వయంతో పనిచేసి, సారా తయారీని అరికట్టాలని సూచించారు. నవోదయం 2.0 కార్యక్రమంలో భాగంగా ఇప్పటివరకు జిల్లాలో 94 అవగాహన సదస్సులు, 16 కళాజాతా కార్యక్రమాలు నిర్వహించినట్లు వెల్లడించారు. అనంతరం నాటుసారా నిర్మూలన కోసం జిల్లా ఎక్సైజ్ శాఖ రూపొందించిన పోస్టర్లను విడుదల చేశారు. కార్యక్రమంలో ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ నాగమద్దయ్య, కమిషనర్ గోవిందునాయక్; అధికారులు ఆదినారాయణ, నరసింహులు, డీపీఓ సమత, డీఈఓ కిష్టప్ప తదితరులున్నారు.

చావుకొచ్చిన సమస్య

- కొత్తచెరువులో ఆఖరి మజిలీకి అగచాట్లు
- శ్మశాన వాటికకు స్థలం కరువు
- కాలువ, చెరువుగట్లలో పూడుస్తున్న ప్రజలు

కొత్తచెరువు, ఆగస్టు 5(ఆంధ్రజ్యోతి): మండలకేంద్రంలో చావుకు సమస్య వచ్చింది. మరణించినవారిని పూడ్చడానికి శ్మశానవాటిక లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. జిల్లా కేంద్రానికి అతి సమీపంలో ఉన్న కొత్త చెరువు దిన దినాభివృద్ధి చెందుతుండటంతో చుట్టు పక్కల గ్రామాల ప్రజలు ఇక్కడకు వచ్చి స్థిరపడుతున్నారు. దీంతో జనాభా 30వేలకు పైగా పెరిగింది. ఇన్ని వేల మంది ఉన్న ఊరికి శ్మశానవాటిక లేదు. దీంతో గ్రామంలో ఎవరైనా మృతి చెందితే సమీపంలోని బుక్క పట్నం చెరువులోను, కాలువ గట్ల పైన, ఆర్‌అండ్‌బీ రోడ్డుకు ఇరువైపులా ఉన్న స్థలాల్లో పూడుస్తున్నట్లు ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత ఏడాది నవంబరులో కమ్మపాళ్యం ప్రాంతానికి చెందిన ఒక వ్యక్తి మృతి చెందాడు. కుటుంబ సభ్యులు మృతదేహాన్ని పూడ్చడానికి చెరువు సమీపంలో గొయ్యిని తవ్వారు. అయితే అందులో నీరు ఊరడంతో ఇబ్బంది పడ్డారు. చివరకు బకెట్లతో నీళ్లను తోడేసి అంత్యక్రియలు నిర్వహించారు. ఇలాంటి సంఘటనలు అనేకం ఉన్నట్లు గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

శ్మశాన వాటిక కోసం కదిలిన అధికారులు

అక్షరమే అండగా పరిష్కారమే అజెండగా ఏబీఎన్ ఆంధ్రజ్యోతి ఆధ్వర్యంలో జనవరి 27న స్థానిక జూనియర్ కళాశాల మైదానంలో గ్రామసభను ప్రజాప్రతినిధులు, అధికారులు సమక్షంలో నిర్వహించారు. ఈ గ్రామ సభలో స్థానిక ఎమ్మెల్యే సింధూరా రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి దృష్టికి శ్మశానవాటిక సమస్యను ప్రజలు తీసుకెళ్లారు. దీంతో శ్మశానవాటికకు స్థల సేకరణ చేయాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ఈక్రమంలోనే రెవెన్యూ అధికారులు పుట్టపర్తి రహదారి సమీపంలో సర్వే నంబర్ 1451లో 1,2,3 లెటర్లలో 3.70 ఎకరాల భూమిని శ్మశానవాటిక కోసం మార్చిలో గుర్తించారు. అయితే అందులోకి వెళ్లడానికి దారి లేకపోవడంతో సమస్య మళ్లీ మొదటికి వచ్చింది. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి శ్మశానవాటిక స్థల సమస్యను పరిష్కరించాలని గ్రామస్థులు కోరుతున్నారు.



మృతదేహాన్ని పూడ్చడానికి గుంత తవ్వితే నీళ్లు ఊరడంతో బయటకు ఎత్తిపోస్తున్న దృశ్యం(ఫైల్)



శ్మశానవాటిక కోసం భూమిని పరిశీలిస్తున్న రెవెన్యూ అధికారులు (ఫైల్)

ఊ అంటే.. ఉరి..!

ఒకే రోజు నలుగురి బలవన్మరణం



- పెళ్లి ఇష్టంలేదని చెప్పలేక.. కూతురు
- కొత్త చీర కొనివ్వలేదని మరో కూతురు
- బడికి వెళ్లమన్నందుకు కుమారుడు
- మద్యానికి డబ్బు ఇవ్వలేదని భర్త

ఉమ్మడి జిల్లాలో విషాదకర ఘటనలు



● కాలేజీలో ఫ్రెషర్స్ డే..! కొత్త చీర కొనివ్వమని అమ్మను అడిగింది. ఇప్పటికే అప్పుల్లో ఉన్నాం. పూట గడవటమే కష్టంగా ఉంది. ఉన్నవాటితో సర్దుకోమ్మా అంది తల్లి. కానీ కూతురు అర్థం చేసుకోలేదు. ఏడుస్తూ పడుకుని, ఉదయాన్నే లేచి ఉరి వేసుకుంది.



● పదో తరగతి చదువుతున్నాడు. భవిష్యత్తును నిర్ణయించే కీలకమైన చదువు. కొడుకు బడికి వెళ్లకుండా అమ్మ వెంట పొలానికి వెళ్లాడు. బాగా చదువుకోకుండా ఇలా చేస్తున్నావెందుకు అని అమ్మ మందలించింది. ఇంటికి వెళ్లి ఆత్మహత్య చేసుకున్నాడు.



● మద్యానికి బానిసయ్యాడు. కుటుంబ బరువు బాధ్యతలు చూసుకోవాల్సింది పోయి.. తాగేందుకు డబ్బు ఇవ్వాలని భార్యపై ఒత్తిడి చేశాడు. డబ్బులు ఇవ్వలేదని ఉరి వేసుకున్నాడు.

●ఒక్కగానొక్క కూతురు. అల్లారు ముద్దుగా పెరిగింది. బాగా చదివి, ఉద్యోగం చేస్తూ తన కాళ్లపై తాను నిలబడింది. ఆమెను అడిగే పెళ్లి కుదిర్చారు తల్లిదండ్రులు. ఎంతో ప్రేమగా పెంచిన తల్లిదండ్రుల వద్ద పెళ్లి ఇష్టం లేదన్న విషయం దాచింది. తీరా తాళి కట్టాక నాన్నకు విషయం చెప్పింది. తను ఏం చేయగలడు..? 'ముందే ఎందుకు చెప్పలేదు తల్లీ..?' అని ఆవేదనగా అడిగాడు. 'మీ పరువు తీయలేను నాన్నా..' అంది తను. ప్రాణం తీసేసుకుంది.

ఇలా.. ఉమ్మడి జిల్లాలోని వేర్వేరు ప్రాంతాల్లో నలుగురు ఉరి వేసుకున్నారు. కొత్త చీర కొనివ్వలేదని విద్యార్థిని, మద్యం తాగేందుకు భార్య డబ్బులు ఇవ్వలేదని భర్త, బడికి వెళ్లమని తల్లి మందలించిందని కుమారుడు, ఇష్టం లేని పెళ్లి జరిగిందని నవ వధువు.. ఇలా ఒక్కొక్కరు ఒక్కో కారణంతో బలవన్మరణానికి పాల్పడ్డారు. తల్లిదండ్రులు, బంధుమిత్రులను శోక సంద్రంలో ముంచేశారు.

(వివరాలు 7లో)

వైసీపీ డ్రామాలు..!

ఉచిత గ్యాస్ సొమ్ము అందలేదంటూ అబద్ధాలు..

లబ్ధిదారులతో నాటకాలు

సొమ్ము జమైనట్లు ఆధారాలు బయటపెట్టిన టీడీపీ





వైసీపీ నాటకాన్ని బయటపెట్టిన ఐటీడీపీ బెస్త నరేష్, గ్యాస్ డబ్బులు జమైనట్లు నరేష్ బయటపెట్టిన ఆధారం

కణేకల్లు, ఆగస్టు5(ఆంధ్రజ్యోతి): వైసీపీకి అబద్ధాలతో మభ్యపెట్టడం బాగా వంటబట్టినట్లుంది. అధికారం పోయినా.. ఆ వాసనలు పోలేదు. ఉచిత గ్యాస్ పథకం సొమ్ము జమైనా.. కాలేదంటూ డ్రామాలు ఆడించారు వైసీపీ నాయకులు. లబ్ధిదారులతో అబద్ధాలు పలికించి, మభ్యపెట్టాలని చూశారు. సొమ్ము జమైనట్లు టీడీపీ ఆధారాలతో బయటపెట్టడంతో వైసీపీ డ్రామా బహిర్గతమైంది. మండలంలోని పూలచెర్ల గ్రామంలో వైసీపీ నాయకులు ఈనెల 3వ తేదీన 'బాబు ష్యూరిటీ.. మోసం గ్యారెంటీ' కార్యక్రమం నిర్వహించారు. అదే గ్రామానికి చెందిన శాంతమ్మ, లక్ష్మక్క, పెన్నక్కకు ఉచిత గ్యాస్ పథకం సొమ్ము అందలేదంటూ అబద్ధాలు పలికించారు. అదే గ్రామానికి చెందిన ఐటీడీపీ కార్యకర్త బెస్త నరేష్. సదరు మహిళలు పొందిన ఉచిత గ్యాస్ లబ్ధిని ఆధారాలతో సహా బయటపెట్టి, వైసీపీ వారి నోళ్లు మూయించాడు. నరేష్ మంగళవారం మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వానికి వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేక వైసీపీ నాయకులు గ్రామాల్లో తిరుగుతూ లబ్ధిదారులను మభ్యపెట్టిస్తూ అబద్ధాలు చెప్పిస్తున్నారని మండిపడ్డారు. ఇలాంటి వాటిని టీడీపీ తిప్పికొడుతుందన్నారు.

అనంతపురంలోని గుల్జార్‌పేటలో...



కరిగిన మేఘం



అనంతపురంలోని రామ్‌నగర్ 80ఫీట్ రోడ్డు వద్ద..

(5వ పేజీ తరువాయి)

శెట్టూరు 12.6, కంబదూరు 12.4, బొమ్మనహాళ్ 11.8, గార్లదిన్నె 10.6, గుమ్మఘట్ట 10.2, బుక్కరాయసముద్రం, అనంతపురం 9.2 మి.మీటర్ల వర్షపాతం నమోదైంది. మిగతా మండలాల్లో 7.2 మిల్లీమీటర్లలోపు వర్షపాతం నమోదైంది. మంగళవారం అనంతపురం, నార్పల, గుమ్మఘట్ట, బెళుగుప్ప మండలాల్లో ఓ మోస్తరు వర్షం పడింది. డి. హీరేహాల్, పుట్లూరు, గుత్తి, కూడేరు, ఉరవకొండ, గార్లదిన్నె, విడపనకల్లు మండలాల్లో చిరుజల్లులు పడ్డాయి.

తడిసి ముద్దయిన అనంత

కుండపోత వర్షంతో అనంతపురం నగరం మంగళవారం తడిసిముద్దయ్యింది. నగరంలోని ప్రధాన రహదారులపై వాన నీరు పొంగిపొర్లడంతో ప్రజల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. లోతట్టు ప్రాంతాలు నీటితో మునిగిపోయాయి.

బెళుగుప్ప: మండలంలో సోమవారం రాత్రి 90.8 మిల్లీమీటర్ల వర్షం కురిసింది. దీంతో వాగులు వంకలు పొంగిపొర్లాయి. ఖరీఫ్‌లో సాగు చేసిన పంటలు ఎండిపోతున్న దశలో కురిసిన ఈ వర్షం రైతులకు ఉపశమనం కలిగించింది. బెళుగుప్పలో నాగుల చెరువు 80 శాతం నిండింది.

పలుచోట్ల భారీ వర్షం

శ్రీసత్యసాయి జిల్లాలో సోమవారం రాత్రి పలుచోట్ల భారీ వర్షం కురిసినట్లు వాతావరణశాఖ అధికారులు పేర్కొన్నారు. జిల్లాలో అత్యధికంగా గాండ్లపెంటలో 71.2 మి.మీటర్లు, అత్యల్పంగా నంబులపూలకుంటలో 1.6 మి.మీటర్ల వర్షపాతం నమోదైంది. సోమందేపల్లి 56.4, పుట్టపర్తి 55.4, అగళి 48.6, పెనుకొండ 48.2, గోరంట్ల 45.2, కొత్తచెరువు 43.2, ముదిగుబ్బ 42.2, కదిరి 38.8, మడకశిర 38.8, నల్లచెరువు 38.2, రామగిరి 36.6, బుక్కపట్నం 36.2, చెన్నేకొత్తపల్లి 33.6, పరిగి 30.6, లేపాక్షి 30.4, అమరాపురం 29.4, రొళ్ల 29.4, నల్లమాడ 29.0, తాడిమర్రి 26.0, హిందూపురం 25.8, రొద్దం 21.6, తనకల్లు 20.8, ధర్మవరం 19.4, చిలమత్తూరు 16.8, గుడిబండ 11.2, కనగానపల్లి 8.2, అమడగూరు 6.6, ఓబుళదేవరచెరువు 4.2, బత్తలపల్లి 3.4 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. జిల్లా సగటు 947.0 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైనట్లు వాతావరణశాఖ అధికారులు పేర్కొన్నారు. పరిగి మండల కేంద్రంలో భారీ వర్షానికి ఇళ్లలోకి నీరు చేరింది. ప్రజలు ఇబ్బంది పడ్డారు.



నిండిన బెళుగుప్ప నాగుల చెరువు

పిడుగుపాటుతో మహిళ మృతి

మడకశిర మండలంలోని ఉప్పార్లపల్లి గ్రామానికి చెందిన గొర్రెల కాపరి రత్నమ్మ (46) మంగళవారం సాయంత్రం పిడుగు పడి మృతి చెందారు. రత్నమ్మ పొలం నుంచి గొర్రెలను ఇంటికి తీసుకెళ్తుండగా ఆమెపై పిడుగు పడటంతో అక్కడికక్కడే మృతి చెందారు. భర్త నాగరాజు, కుటుంబ సభ్యులు ఘటనా స్థలాన్ని పరిశీలించి, మృతదేహాన్ని ఇంటికి తీసుకెళ్లారు. మృతురాలికి ఇద్దరు కుమారులు ఉన్నారు.



మృతి చెందిన గొర్రెల కాపరి రత్నమ్మ

స్కానింగ్ కేంద్రం వద్ద యువకుడి మృతి



మధునాయక్ (ఫైల్)

అనంతపురం వైద్యం, ఆగస్టు 5(ఆంధ్రజ్యోతి): ఉదర సంబంధిత వ్యాధితో చికిత్స కోసం సర్వజన వైద్య శాలకు వచ్చిన మధు నాయక్ (23) అనే యువకుడు.. స్కానింగ్ కేంద్రం వద్ద మృతి చెందాడు. కుటుంబ సభ్యులు తెలిపిన మేరకు, బెళుగుప్ప తండాకు చెందిన నాగిని బాయి, తవర్య నాయక్ దంపతుల రెండో కుమారుడు మధునాయక్ బేల్దారి పనులకు వెళ్లేవాడు. వారం రోజులుగా కడుపునొప్పితో బాధపడుతున్నాడు. కడుపు వాపువచ్చి గట్టిగా మారిపోయింది. దీంతో మధునాయక్‌ను కుటుంబ సభ్యులు మంగళవారం సర్వజన వైద్యశాలకు తీసుకువచ్చారు. జనరల్ సర్జన్ ఓపీలోని డాక్టర్లు మధునాయక్‌ను పరీక్షించి, అల్ట్రాసౌండ్ స్కానింగ్‌కు పంపారు. ఉదర కుహరంలో అదనపు ద్రవం పేరుకుపోయినట్లు స్కానింగ్‌లో గుర్తించారు. దీంతో పొత్తి కడుపునకు వాపు వచ్చి, శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు తలెత్తాయని గుర్తించారు. స్కానింగ్ అనంతరం బయట కూర్చున్న మధునాయక్, ఉన్నఫలంగా కిందపడిపోయారు. అక్కడి డాక్టర్లు సీపీఆర్ చేసి అత్యవసర విభాగానికి తరలించారు. పరీక్షించిన వైద్యులు, మృతిచెందినట్లు గుర్తించారు. కుటుంబానికి ఆసరగా ఉంటున్న కుమారుడి మృతితో కుటుంబ సభ్యులు కన్నీటిపర్యంతమయ్యారు.

ఏపీఐఐసీకి భూములను అప్పగించాలి

ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి జయలక్ష్మి

పుట్టపర్తి, ఆగస్టు 5 (ఆంధ్రజ్యోతి): ప్రకృతి సిద్ధంగా ఉన్న నీటి ప్రవాహ మార్గాలు, పారిశుధ్య నిబంధనలపై ఎలాంటి అభ్యంతరం లేకుండా ఏపీఐఐసీకి భూముల అప్పగింత జరగాలని ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి జయలక్ష్మి మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. మడకశిర మండంలోని రాళ్ళ అనంతపురం గ్రామంలో ఉన్న సర్వే నెంబరు 1-1, 2-2, 46-2 మొదలైన వాటిలో మొత్తం 439.27 ఎకరాల భూమిని ఏపీఐఐసీ అవసరాల నిమిత్తం అప్పగించాలన్నారు. అలాగే మరో 2.24 ఎకరాల భూమిని మొత్తంగా 441.51 ఎకరాల భూమిని ఏపీఐఐసీకి అప్పగించాలని ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి ఆదేశాలు జయలక్ష్మి జారీ చేశారు. ఇందులో భూమిని ఇతరులకు బదిలీ లీజువంటి చర్యలు చేయరాదని, పర్యావరణ హితమైన ప్రాంతాలు, నీటి మడుగులను చెరపరాదని, అప్పగించిన భూమిని మూడేళ్లలో వినియోగించాలన్నారు. ఇప్పటికే ఉన్న రహదారులను అడ్డగించరాదని ఆదేశించారు. వీటిని జిల్లా కలెక్టర్ పరివేక్షించాలని సూచించారు.

లోన్ ఇప్పిస్తానని మోసం

- రూ.6 లక్షలు, 5 తులాల బంగారం కాజేసిన ఘనుడు

అనంతపురం క్రైం, ఆగస్టు 5(ఆంధ్రజ్యోతి): ఓ కేటుగాడు హౌసింగ్ లోన్ ఇప్పిస్తానని చెప్పి రూ.ఆరు లక్షలు, ఐదు తులాల బంగారం నొక్కేశాడు. మోసపోయామని గ్రహించిన బాధితులు త్రీటౌన్ పోలీసుల ను ఆశ్రయించారు. నగరంలోని మూడో రోడ్డుకు చెందిన రఘునాథ్, లక్ష్మీదేవి భార్యాభర్తలు. వీళ్లకు ఇద్దరు కుమార్తెలు. నాయిబ్రాహ్మణుడైన రఘునాథ్ మేళం వాయిస్తాడు. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకులో పనిచేస్తానని చెప్పి సతీష్ కుమార్ అనే వ్యక్తి ఇతడితో పరిచయం పెంచుకున్నాడు. ఇల్లు కట్టుకోవడానికి లోన్ ఇప్పిస్తానని చెప్పడంతో రఘునాథ్ నమ్మాడు. లోన్ కావాలంటే డబ్బులు ఇవ్వాలంటూ గత రెండేళ్లలో రూ. 6 లక్షల వరకూ విడతల వారీగా ఇప్పించుకున్నాడు. అక్కడితో ఆగకుండా ష్యూరిటీ కోసం 5 తులాల బంగారు కూడా తీసుకున్నాడు. తర్వాత కనిపించకుండా తిరిగాడు. ఏప్రిల్ 26న సతీష్ కనిపించడంతో బాధితుడు గట్టిగా నిలదీశాడు. దీంతో రూ. 6 లక్షలకు బాకీ ఉన్నట్టుగా ఒక అగ్రిమెంట్ రాయించి ఇచ్చి, బంగారం బ్యాంకులో లోన్‌కు ష్యూరిటీ ఇచ్చానని చెప్పి అక్కడి నుంచి జారుకున్నాడు. తర్వాత పలుమార్లు ఫోన్ చేసినా సతీష్ స్పందించలేదు. మోసపోయామని గ్రహించిన బాధితుడు త్రీటౌన్ పోలీసులను ఆశ్రయించాడు. దీంతో పోలీసులు కేసు నమోదు చేశారు.

ఏఐతో సుస్థిర వ్యవసాయం

- ఇన్‌చార్జ్ కలెక్టర్

అనంతపురం కలెక్టరేట్, ఆగస్టు 5(ఆంధ్రజ్యోతి): వ్యవసాయ, అనుబంధ రంగాలలో అగ్రిస్టాక్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ) ఉపయోగించి మరింత లాభదాయకమైన, మెరుగైన సుస్థిరమైన వ్యవసాయ పద్ధతులను అమలు చేయవచ్చని జిల్లా ఇన్‌చార్జ్ కలెక్టర్ శివనారాయణ శర్మ అన్నారు. ఇన్‌చార్జ్ కలెక్టర్ అధ్యక్షతన కలెక్టరేట్‌లో మంగళవారం వ్యవసాయ, అనుబంధ శాఖల జిల్లా స్థాయి అధికారులతో జిల్లా స్థాయి శిక్షణ, అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇన్‌చార్జ్ కలెక్టర్ పలు సూచనలు చేశారు. జిల్లా వ్యవసాయ అధికారిణి ఉమామహేశ్వరమ్మ మాట్లాడుతూ... అగ్రిస్టాక్ యాప్‌లో రిజిస్ట్రేషన్ అయిన ప్రతి రైతుకు 11అంకెల గల యూనిక్ ఐడీ నెంబర్‌ను కేటాయించినట్లు తెలిపారు. జిల్లాలో ఇప్పటివరకు 2.8లక్షలు రిజిస్ట్రేషన్లు పూర్తి చేసినట్లు తెలిపారు.

ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఏర్పాటు



ఎస్ఎఫ్ఐ నూతన కమిటీ

శింగనమల, ఆగస్టు5(ఆంధ్రజ్యోతి): ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీని ఏర్పాటు చేసినట్లు నేతలు తెలిపారు. మండల కేంద్రంలో మంగళవారం ఎస్ఎఫ్ఐ జిల్లా ప్లీనరీ నిర్వహించా రు. ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడిగా తరిమెల గిరి, ప్రధాన కార్యదర్శిగా ఓతూరు పరమేష్, ఉపాధ్యక్షులుగా వైటీసీ రమేష్,బంగి శివ, వంశీ, సహాయకార్యదర్శిగా సూర్యప్రకాశ్, భీమేష్, వెంకీ, శివ, నవీన్, అరుణ్, రషీద్, 12 మంది సభ్యులను ఎంపిక చేశారు.

రంగస్థల నటుడు నారాయణ రెడ్డి కన్నుమూత



నారాయణరెడ్డి (ఫైల్)

పెనుకొండ, ఆగస్టు 5(ఆంధ్ర జ్యోతి): ప్రముఖ రంగస్థల నటుడు, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడు కొండాపురం గ్రామానికి చెందిన జొన్నల నారాయణరెడ్డి(80) మంగళవారం కన్నుమూశారు. అనేక నాటకాల్లో శ్రీకృష్ణుడి పాత్రలో ప్రేక్షకులను మెప్పించడంతోపాటు అనేక అవార్డులను అందుకున్నారు. ఆయన మృతిపట్ల ఘనగిరి లలిత కళాపరిషత్ కళాకారులు కోనాపురం ఈశ్వరయ్య, కోగిర జయచంద్రారెడ్డి, నారాయణస్వామి, నారాయణ, గోవిందు, బాబయ్య, మారుతి, లింగారెడ్డి, నాగరాజు, చెన్నప్ప తదితరులు నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.

చీనీ టన్ను రూ.14వేలు

అనంతపురంరూరల్, ఆగస్టు 5(ఆంధ్రజ్యోతి): స్థానిక వ్యవసాయ మార్కెట్‌లో మంగళవారం సీజనల్ చీనీకాయలు టన్ను గరిష్ఠంగా రూ. 14వేలతో అమ్ముడుపోయినట్లు మార్కెట్ ఎంపిక శ్రేణికార్యదర్శి గోవిందు తెలిపారు. కనిష్టంగా రూ.3వేలు, సరాసరి ధర రూ.10వేలు పలికాయని వివరించారు. మార్కెట్‌కు మొత్తంగా 810 టన్నుల చీనీకాయలు వచ్చినట్లు పేర్కొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ట్రాన్స్‌జెండర్ మృతి

కనగానపల్లి, ఆగస్టు 5(ఆంధ్రజ్యోతి): మండలంలోని పర్వతదేవరపల్లిలో మంగళవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో గుర్తుతెలియని ట్రాన్స్‌జెండర్ మృతిచెందారు. బెంగళూరు నుంచి అనంతపురం వెళుతున్న ఓ కంటెనర్ వాహనం ముందు వెళుతున్న ఓ లారీని వేగంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో అందులో ప్రయాణిస్తున్న ట్రాన్స్‌జెండర్ అక్కడికక్కడే మృతి చెందారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. మృతురాలి వివరాలపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

రేపు జాతీయ చేనేత దినోత్సవ సమావేశం

అనంతపురం అర్బన్, ఆగస్టు 5 (ఆంధ్రజ్యోతి): జిల్లా చేనేత, జౌళి శాఖ ఆధ్వర్యంలో ఈనెల 7న జాతీయ చేనేత దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు చేనేత, జౌళి శాఖ సహాయ సంచాకులు వరప్రసాద్ పేర్కొన్నారు. ఈనెల 7న ఉదయం 11 గంటలకు స్థానిక సంగమేశ్వర సర్కిల్ నుంచి కలెక్టరేట్ మీదుగా పెన్నార్ భవన్ వెనుకవైపున ఉన్న చేనేత జౌళి శాఖ కార్యాలయం దాకా ర్యాలీ నిర్వహిస్తామన్నారు. ఆ తర్వాత కార్యాలయం ఆవరణలో సమావేశం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా పలువురు సీనియర్ చేనేత కళాకారులను సన్మానిస్తామని తెలిపారు. సంబంధిత అధికారులు, సిబ్బంది, చేనేతలు హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

జిల్లాస్థాయి క్రీడాపోటీలు ప్రారంభం



క్రీడాపోటీలను ప్రారంభిస్తున్న డీఎస్‌డీఓ

అనంతపురం క్లాక్‌టవర్, ఆగస్టు 5 (ఆంధ్రజ్యోతి): మేజర్ ధ్యాన్‌చంద్ జయంతిని పురస్కరించుకుని మంగళవారం స్థానిక అశోక్‌నగర్‌లోని డీఎస్ఏ ఇండోర్ స్టేడియంలో జిల్లాస్థాయి క్రీడాపోటీలు మంగళవారం ప్రారంభమయ్యాయి. జిల్లా క్రీడాభివృద్ధి అధికారి (డీఎస్‌డీఓ) ఉదయ్‌భాస్కర్ పోటీలను ప్రారంభించారు. అండర్-22 విభాగంలో బాల, బాలికలకు జిల్లాస్థాయిలో కబడ్డీ, బాస్కెట్ బాల్, బ్యాడ్మింటన్, వెయిట్ లిఫ్టింగ్, బాక్సింగ్ పోటీలు నిర్వహించారు. వెయిట్ లిఫ్టింగ్ 18 మంది, బ్యాడ్మింటన్ 25, బాస్కెట్‌బాల్ 60, బాక్సింగ్ 10 మంది, కబడ్డీ 88 మంది మొత్తం 200 మందికిపైగా పోటీల్లో పాల్గొన్నారు. విజేతలకు తిరుపతిలో జోనల్ స్థాయి పోటీలుంటాయన్నారు. కార్యక్రమంలో డీఎస్ఏ సూపరిండెంట్ దేవమణి, కోచ్‌లు అనిల్‌కుమార్, జబీవుల్లా, రాఘవేంద్ర, నరేష్, అలీ, ఓంప్రకాష్, మద్దిలేటి, మంజుల, సంధ్య, లక్ష్మి, సుచీంద్ర, వీడీలు ప్రవీణ్‌కుమార్, సిరాజ్ పాల్గొన్నారు.

కొంచెం ఇష్టం.. ఇంకొంచెం కష్టం

- పీఆర్‌లో బిల్లుల చెల్లింపుల పరిస్థితి
- పని చేసిన అందరికీ రాని బిల్లులు

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 5(ఆంధ్రజ్యోతి): పంచాయతీరాజ్ విభాగంలో చేసిన పనులకు బిల్లు చెల్లింపు కొందరికి మోదం, మరికొందరికి ఖేదం అన్నట్లుగా తయారైంది. చేపట్టిన పనులకు అనుగుణంగా రికార్డులు ఉండి, ఆన్‌లైన్‌లో అమౌంట్ చూపించిన వారి మొహాల్లో ఆనందం తాండవిస్తోంది. 'మేము పనులు చేశాం. మాకు బిల్లులు రావాలని వచ్చిన కొందరికి ఆన్‌లైన్‌లో అమౌంట్ చూపించకపోవడంతో నిరాశ కనపడుతోంది. 2014-15 సంవత్సరంలో చేపట్టిన అభివృద్ధి పనులకు అప్పట్లో పనులు పూర్తి చేసిన వాటికి 21 శాతం పెండింగ్ పెట్టి మిగిలిన బిల్లులు చెల్లించారు. కూటమి ప్రభుత్వం కొలువు తీరిన తరువాత అప్పటిలో అభివృద్ధి పనులు చేపట్టిన వారు 21 శాతం పెండింగ్ పెట్టడం ద్వారా తీవ్రంగా నష్టపోయారన్న ఆలోచనతో క్లోజ్ చేసిన పనులకు సంబంధించి రీ ఓపెన్ చేయించి పెండింగ్ బిల్లుల చెల్లింపునకు శ్రీకారం చుట్టారు. అందులో భాగంగా 1800 పనులకు రూ.9 కోట్ల వరకు చెల్లించేలా చర్యలు చేపట్టారు. అయితే పదేళ్ల కిందట చేపట్టిన పనులు కావడంతో కొన్నింటికి రికార్డులు దొరక్క కాంట్రాక్టర్లు ఇబ్బంది పడుతున్నారు. మరి కొన్నింటికి రీ ఎస్టిమేషన్ అప్‌లోడ్ చేయాలని ఆన్‌లైన్‌లో చూపిస్తున్నప్పటికి అప్‌లోడ్ చేసే అప్షన్ లేకపోవడం ఇబ్బందికరంగా మారింది. ప్రస్తుతం ఉన్న ఆప్షన్స్‌కు అనుగుణంగా బిల్లులు చెల్లించేలా అధికార యంత్రాంగం తగిన చర్యలు చేపడుతోంది. రికార్డులు లేనివాటికి సంబంధించి ఇబ్బందులు తప్పడం లేదు. అందులో భాగంగా మంగళవారం కూడ పంచాయతీరాజ్ ఈఈ కార్యాలయంలో ఎమ్‌బుక్స్‌తో కాంట్రాక్టర్లు సందడి కనిపించింది. అధికారులు సైతం ఎక్కడ చూసినా టేబుళ్లపై ఎంబుక్ కట్టల పరిశీలనలో నిమగ్నం అయ్యారు.

జీఓ 137ను ఉపసంహరించుకోవాలి



మీడియా సమావేశంలో పీఎస్ ఖాన్ తదితరులు

ఈయూ ప్రాంతీయ కార్యదర్శి పీఎస్ ఖాన్

అనంతపురం టౌన్, ఆగస్టు 5 (ఆంధ్రజ్యోతి): విజయవాడలో ఏపీఎస్ ఆర్టీసీ స్థలాన్ని అంతర్జాతీయ సంస్థ లూలూ మాల్‌కు కేటాయిస్తూ ప్రభుత్వం జారీ చేసిన జీఓ నంబర్ 137ను ఉపసంహరించుకోవాలని ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ ప్రాంతీయ కార్యదర్శి పీఎస్ ఖాన్ డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని రెవెన్యూ భవన్‌లో మంగళవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. విజయవాడ పాత బస్టాండు, గవర్నర్ పేట 1, 2 డిపోల్లో దాదాపు 4.15 ఎకరాల స్థలాన్ని ఖాళీ చేసి లూలూ మాల్‌కు కట్టబెట్టడం బాధాకరమని అన్నారు. లూలూ మాల్‌కు కేటాయించిన స్థలాన్ని 1959లోనే గజం రూ.16 చొప్పున రూ.4.06 లక్షలు ప్రభుత్వానికి చెల్లించి ఆర్టీసీ కొనుగోలు చేసిందని అన్నారు. రిలయన్స్, డీమార్ట్, జుడియో వంటి పెద్ద పెద్ద సంస్థలు ప్రైవేట్ స్థలాలను కొనుగోలు చేసి షాపింగ్ మాల్స్ ఏర్పాటు చేసుకుంటున్నాయని అన్నారు. అలాంటిది లూలూ మాల్‌కు ఆర్టీసీ స్థలాన్ని ప్రభుత్వం కట్టబెట్టడం సరికాదని అన్నారు. ప్రభుత్వం తన నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని, లేదంటే ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. సమావేశంలో ఈయూ రీజనల్ అధ్యక్షుడు విజయభాస్కర్ రెడ్డి, కోశాధికారి రామకృష్ణ, ప్రచార కార్యదర్శి కల్లప్ప తదితరులు పాల్గొన్నారు.

ర(న)క్ష..!

రీసర్వేతో ప్రభుత్వ, ప్రైవేటు ఆస్తులకు రక్షణ

ఉమ్మడి జిల్లాలో 12 మున్సిపాలిటీల్లో శ్రీకారం

ప్రైవేటు, ప్రభుత్వ ఆస్తులపై రానున్న స్పష్టత

ఆధునిక సాంకేతికత ఆధారంగా సర్వే

నక్ష రీ సర్వేతో ఆక్రమణదారుల్లో గుబులు



రీ సర్వే చేస్తున్న టౌన్ ప్లానింగ్ సిబ్బంది

అనంతపురం క్లాక్‌టవర్, ఆగస్టు 5(ఆంధ్రజ్యోతి): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా చేపడుతున్న నక్ష రీ సర్వేతో కబ్జాదారుల గుండెల్లో గుబులు రేగుతోంది. మున్సిపాలిటీల్లో ప్రభుత్వ, ప్రైవేటు ఆస్తులు ఆక్రమణలకు గురికాకుండా కాపాడేందుకు వందేళ్ల తర్వాత నక్ష రీసర్వే చేపట్టారు. ఇప్పటికే ఉమ్మడి జిల్లాలోని అనంతపురం నగరపాలక సంస్థతో పాటు 11 మున్సిపాలిటీలలో నక్ష రీసర్వే ప్రారంభించారు. దీంతో ఆక్రమణలు ఒక్కోటి బయటపడుతున్నాయి. టౌన్‌ప్లానింగ్ అధికారులు, గ్రామ-వార్డు ప్లానింగ్ అసిస్టెంట్లు నక్ష రీ సర్వేలో భాగస్వాములుగా ఉన్నారు. వీరికి రెవెన్యూ, సర్వే రికార్డుల శాఖ సిబ్బంది సహకారం అందించనున్నారు. సుమారు వంద రోజుల పాటు సాగే నక్ష రీసర్వేతో మున్సిపాలిటీలలో ఉన్న ప్రైవేటు, ప్రభుత్వ ఆస్తులపై స్పష్టత రానుంది. ఇందులో ఆక్రమణకు గురైన ఆస్తులను ప్రభుత్వం స్వాధీనం చేసుకునేందుకు మార్గం సుగమమైనట్లేనని తెలుస్తోంది. అయితే నక్ష రీసర్వే చేస్తున్న సిబ్బందిని ఆక్రమణదారులు ప్రలోభ పెట్టేందుకు వెనుకాడటం లేదు. నక్ష రీసర్వే సిబ్బంది ఆక్రమణదారుల మాయలో పడతారా లేక పారదర్శకంగా సర్వే చేస్తారా అనేది ఇక్కడ సందేహంగా ఉంది.

ఉమ్మడి జిల్లాలో మూడు లక్షల ఆస్తుల రీ సర్వే

ఉమ్మడి జిల్లాలోని 12 మున్సిపాలిటీలలో నక్ష రీ సర్వే చేపట్టారు. 12 మున్సిపాలిటీలకు 3 లక్షల ఆస్తులను నక్ష రీ సర్వే చేయాలని శ్రీకారం చుట్టారు. ఇందులో అనంత నగరపాలక సంస్థలో 60294 ప్రైవేటు ఆస్తులు, 1850 ప్రభుత్వ ఆస్తులను రీ సర్వే చేయనున్నారు. హిందూపురం మున్సిపాలిటీలో ప్రైవేటు 40550, ప్రభుత్వ 950. ధర్మవరం ప్రైవేటు 35695, ప్రభుత్వ ఆస్తులు 600, తాడిపత్రి ప్రైవేటు 26601, ప్రభుత్వ 500, గుంతకల్లు ప్రైవేటు 31576, ప్రభుత్వ 600, కదిరి ప్రైవేటు 23023, ప్రభుత్వ 450, రాయదుర్గం ప్రైవేటు 18884, ప్రభుత్వం 300, పుట్టపర్తి ప్రైవేటు ఆస్తులు 14473, ప్రభుత్వ 200, గుత్తి ప్రైవేటు 14154, ప్రభుత్వం 200, కళ్యాణదుర్గం ప్రైవేటు ఆస్తులు 13094, ప్రభుత్వం 150, మడకశిర ప్రైవేటు 7385 ఆస్తులు, ప్రభుత్వ ఆస్తులు 100ను రీ సర్వే చేయనున్నారు.

మొత్తం 12 మున్సిపాలిటీలలో 294260 ప్రైవేటు ఆస్తులు, 6వేలు ప్రభుత్వ ఆస్తులు మొత్తం మూడు లక్షలకు పైగా ఆస్తులను నక్ష కింద రీసర్వే చేయాలని ప్రభుత్వం ఆదేశించింది.

వందేళ్ల తరువాత రీ సర్వే

వంద సంవత్సరాల తరువాత రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 123 మున్సిపాలిటీలలో సుమారు 50లక్షల స్థిరాస్తులను నక్ష పేరుతో రీసర్వే చేస్తున్నారు. రాష్ట్రంలో ప్రజల భూములు, ఆస్తులు గుర్తించి రక్షణ కల్పించేందుకు నక్ష రీసర్వే చేపడుతున్నారు. రెవెన్యూ, సర్వే భూ రికార్డుల శాఖ, మున్సిపల్ శాఖ సంయుక్తంగా డ్రోన్, కార్స్ నెట్‌వర్క్, రోవర్ వంటి అధునాతన పరికరాలతో రీసర్వే చేస్తున్నారు. యాజమాని సమక్షంలో సర్వే చేసి కచ్చితమైన కొలతలు వేసి చూపిస్తున్నారు. రిజిస్ట్రేషన్ పారదర్శకతతో జరిగి, డూప్లికేట్ రిజిస్ట్రేషన్‌ను అరికట్టవచ్చును. ప్రతి ఆస్తికి సంబంధించి జియో మ్యాపింగ్, క్యూఆర్ కోడ్ చేసి, రికార్డు ట్యాంపరింగ్ జరగకుండా నివారించవచ్చు.



పారదర్శకంగా చేస్తున్నాం

అనంత నగరపాలక సంస్థ పరిధిలో చేపడుతున్న నక్ష రీసర్వేను పారదర్శకంగా చేపడుతున్నాం. క్షేత్రస్థాయిలో ప్రతి ఆస్తికి కొలతలు సక్రమంగా తీసుకుని, మార్కెట్ విలువను కూడా జోడించి ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నాం. టెక్నాలజీని ఉపయోగించి ప్రైవేటు, ప్రభుత్వ ఆస్తులను రీసర్వే చేసి పూర్తి వివరాలను ప్రభుత్వానికి అందజేస్తాం.

- శిరీష, ఇన్‌చార్జి ఏసీపీ, అనంత నగరపాలక సంస్థ

ఆస్తుల పరిరక్షణకే...

ఉమ్మడి జిల్లాలోని అనంత నగరపాలక సంస్థతో పాటు 11 మున్సిపాలిటీలలో రీసర్వే ప్రారంభించారు. దీంతో ప్రభుత్వానికి, ప్రైవేటుకి ఎన్ని ఆస్తులు ఉన్నాయనే అంశంపైనా స్పష్టత వస్తుంది. ఆక్రమణలకు గురైన ఆస్తులను నక్ష రీసర్వేతో బయటపడితే ప్రభుత్వం స్వాధీనం చేసుకోవడానికి అవకాశం ఉంది. పారదర్శకంగా నక్ష రీసర్వే చేయాలని అధికారులు, ఉద్యోగులను ఇప్పటికే ఆదేశించాం.

- బాలస్వామి, అనంత నగరపాలక సంస్థ కమిషనర్



పథకాల సమాచారం ప్రజలకు చేరాలి: డీపీఓ

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 5 (ఆంధ్రజ్యోతి): పంచాయతీ అడ్వాన్స్‌మెంట్ ఇండెక్స్‌కు అనుగుణంగా ప్రభుత్వ పథకాలకు సంబంధించిన సమాచారం ప్రజల్లోకి వెళ్లేలా పంచాయతీ సిబ్బంది తగిన చర్యలు చేపట్టాలని డీపీఓ నాగరాజునాయుడు సిబ్బందిని ఆదేశించారు. జడ్పీ ఆవరణలోని జిల్లా పంచాయతీ వనరుల కేంద్రంలో 20 పంచాయతీల నుంచి వచ్చిన సిబ్బందితో మంగళవారం సమావేశం నిర్వహించారు. పీఏఐ (పంచాయితీ అడ్వాన్స్‌మెంట్ ఇండెక్స్)కు సంబంధించి సిబ్బందికి తగిన విధంగా శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ శిక్షణలో క్షేత్రస్థాయిలో సిబ్బంది చేపట్టాల్సి అంశాలపై పలు సూచనలు చేశారు. అందుకు అనుగుణంగా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలకు సంబంధించి తగిన సమాచారం ప్రజలకు చేరేలా చూడాలని ఆదేశించారు. ఎక్కడ ఎలాంటి లోపాలకు తావు లేకుండా చూడాలని ఆదేశించారు. పంచాయతీ సిబ్బందికి సంబంధించి 49 అంశాలు, వీటిల్లో సంబంధించి 9 అంశాల సమాచారం సేకరించి, అవగాహన కల్పించాలని సూచించారు.

ఊ అంటే.. ఉరి..!

ఒకేరోజు నలుగురి బలవన్మరణం
ఉమ్మడి జిల్లాలో విషాదకర ఘటనలు

ఉమ్మడి జిల్లాలోని వేర్వేరు ప్రాంతాల్లో నలుగురు ఉరి వేసుకున్నారు. వీరిలో ఇద్దరు విద్యార్థులు, ఓ నవ వధువు, మరో వ్యక్తి ఉన్నారు. ధర్మవరం, సోమందేపల్లి, కళ్యాణదుర్గం మండల పరిధిలోని కుర్లపల్లి, కణేకల్లు మండల పరిధిలోని నల్లంపల్లిలో ఈ ఆత్మహత్యలు చోటు చేసుకున్నాయి. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కొత్త చీర కొనివ్వలేదని..!

ధర్మవరం, ఆగస్టు 5(ఆంధ్రజ్యోతి): ఫ్రెషర్స్ పార్టీకి కొత్త చీర కొనివ్వలేదని తల్లిపై అలిగిన ఇంటర్ విద్యార్థిని ఉషారాణి(17) ఆత్మహత్యకు పాల్పడింది. శ్రీసత్యసాయి జిల్లా ధర్మవరం పట్టణంలోని బాలాజీనగర్‌కు చెందిన భాగ్యమ్మ, శ్రీరాములు దంపతుల రెండో కూతురు ఉషారాణి.. స్థానిక ప్రభుత్వ జూనియర్ కాలేజీలో బైపీసీ ద్వితీయ సంవత్సరం చదువుతోంది. భాగ్యమ్మ చేనేత మగ్గం నేస్తుంటారు. శ్రీరాములు ఓ టీ స్టాల్‌లో పని చేస్తుంటారు. వీరికి ఇద్దరు కూతుళ్లు, ఒక కుమారుడు ఉన్నారు. శ్రీరాములు మద్యానికి బానిస కావడంతో కుటుంబ బాధ్యతలు మొత్తం భాగ్యమ్మపైనే పడ్డాయి. ఈ క్రమంలో రూ.5 లక్షలదాకా అప్పు చేశారు. అప్పు తీర్చే మార్గం కనిపించడం లేదని, కుటుంబ పోషణ భారంగా మారిన ఇలాంటి పరిస్థితుల్లో కొత్త చీర కొనివ్వలేనని కూతురుకు భాగ్యమ్మ సర్దిచెప్పారు. అయినా వినకపోవడంతో సోమవారం రాత్రి మందలించారు. దీంతో ఉషారాణి అలిగి, ఏడ్చుకుంటూ రాత్రి నిద్రపోయింది. మంగళవారం ఉదయం ఎవరిపనిమీద వారు బయటకు వెళ్లారు. ఉషారాణి మాత్రం అలిగి అలాగే పడుకుంది. పెద్ద కూతురును రైల్వే స్టేషన్ వద్ద వదిలిపెట్టిన భాగ్యమ్మ.. ఇంటికి తిరిగి వచ్చేలోగా ఉషారాణి ఇంటి పైకప్పునకు చీరతో ఉరి వేసుకుంది. ఇరుగుపొరుగువారి సాయంతో కిందకు దించి, ఆస్పత్రికి తరలించగా, అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు. తల్లి భాగ్యమ్మ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామని టూటౌన్ సీఐ రెడ్డప్ప తెలిపారు.

పెళ్లి ఇష్టం లేక..!



హర్షిత కుటుంబ సభ్యులను విచారిస్తున్న ఎస్ఐ రమేష్

సోమందేపల్లి(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో నవ వధువు హర్షిత(22) ఆత్మహత్య చేసుకున్నారు. పట్టణంలోని మణికంఠ కాలనీకి చెందిన కృష్ణమూర్తి, వరలక్ష్మి దంపతుల కుమార్తె హర్షిత. కృష్ణమూర్తి కియ అనుబంధ సంస్థలో పనిచేస్తున్నారు. హర్షిత కూడా ఏడాదిన్నరపాటు అక్కడే పనిచేశారు. 2022లో హైదరాబాద్ వెళ్లి, ఇంటీరియర్ డిజైనింగ్ సంస్థలో నాలుగేళ్ల పనిచేశారు. ఒకే కూతురు కావడంతో తల్లిదండ్రులు అల్లారుముద్దుగా పెంచారు. కూతురు ఉద్యోగం చేస్తూ తనకాళ్లపై తాను నిలబడటంతో పెళ్లి చేయాలని నిర్ణయించారు. కర్ణాటకలోని బాగేపల్లి వద్దనున్న రిబ్బూరిపల్లి గ్రామానికి చెందిన నాగేంద్రతో వివాహాన్ని నిశ్చయించారు. వీరి వివాహం సోమవారం జరగాల్సి ఉండటంతో హర్షిత వారం క్రితమే హైదరాబాదు నుంచి ఇంటికి వచ్చారు. బాగేపల్లిలోని ఓ ఫంక్షన్ హాలులో సోమవారం ఉదయం పెళ్లి జరిపించారు. అనంతరం సోమందేపల్లికి చేరుకున్నారు. హైదరాబాద్ నుంచి వచ్చిన తన స్నేహితులతో హర్షిత సరదాగా గడిపారు. ఆ తరువాత విశ్రాంతి తీసుకుంటానని రాత్రి తన గదిలో ఉరి వేసుకున్నారు. కూతురు ఎంతసేపటికీ బయటకు రాకపోవడం, పిలిచినా పలకకపోవడంతో తలుపులు బద్దలు కొట్టి చూశారు. ఫ్యాన్‌కు ఉరి వేసుకున్నట్లు గుర్తించి, వెంటనే కిందకు దించి పెనుకొండ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అప్పటికే ఆమె మృతిచెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. వివాహం ఇష్టంలేక హర్షిత ఆత్మహత్యకు పాల్పడ్డారని ఎస్ఐ రమేష్ తెలిపారు. పెళ్లి జరిగిన తరువాత ఈ విషయాన్ని ఆమె తన తండ్రికి చెప్పారని, ముందుగా ఎందుకు చెప్పలేదని తండ్రి ఆవేదన చెందారని అన్నారు. 'మీ పరువుకు భంగం కలిగించడం ఇష్టంలేక ఒప్పుకున్నా' అని హర్షిత తన తండ్రితో చెప్పారని వివరించారు. ఆ తరువాతే గదిలోకి వెళ్లి ఆత్మహత్య చేసుకున్నారని తెలిపారు. తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నామని అన్నారు.

బడికి వెళ్లమన్నందుకు..!

కణేకల్లు(ఆంధ్రజ్యోతి): బడికి సక్రమంగా వెళ్లనందుకు తల్లి మందలించడంతో అరవింద్(15) అనే విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నాడు. ఏఎస్ఐ శంకర్‌రెడ్డి తెలిపిన మేరకు, కణేకల్లు మండలం నల్లంపల్లి గ్రామానికి చెందిన బసప్ప, రేణుకమ్మ దంపతుల కుమారుడు అరవింద్ హూలచెర్ల పాఠశాలలో 10వ తరగతి చదువుతున్నాడు. పాఠశాలకు వెళ్లకుండా నిర్లక్ష్యం చేయడంతో తల్లి రేణుకమ్మ మందలించారు. అయినా మంగళవారం కూడా బడికి వెళ్లకుండా తల్లితోపాటు పొలంలో టమోటాలు కోసేందుకు వెళ్లాడు. దీంతో 'పదో తరగతి చదువుతున్నావు. ఇలా నిర్లక్ష్యం చేస్తే ఎలా..?' అని తల్లి మరోసారి మందలించడంతో అరవింద్ మనస్తాపానికి గురయ్యాడు. నేరుగా ఇంటికి వెళ్లి ఫ్యాన్‌కు ఉరివేసుకున్నాడు. చుట్టుపక్కల వారు గమనించి, కిందకు దించారు. కణేకల్లు క్రాస్‌లోని ఆర్డీటీ ఆసుపత్రికి తరలించగా, అప్పటికే చనిపోయినట్లు వైద్యులు తెలిపారు. అరవింద్ తండ్రి గతంలోనే చనిపోయారు. ముగ్గురు కూతుళ్ల తరువాత పుట్టిన ఒక్కగానొక్క కొడుకు ఆత్మహత్య చేసుకోవడంతో రేణుకమ్మ కన్నీరుమున్నీరుగా విలపించారు.

తాగేందుకు డబ్బు ఇవ్వలేదని..!

కళ్యాణదుర్గం రూరల్, (ఆంధ్రజ్యోతి): తాగేందుకు భార్య డబ్బు ఇవ్వలేదని నాగేంద్ర ప్రసాద్(43) అనే వ్యక్తి ఉరివేసుకున్నాడు. కళ్యాణదుర్గం మండల పరిధిలోని కుర్లపల్లిలో సోమవారం అర్ధరాత్రి ఈ ఘటన చోటు చేసుకుంది. నాగేంద్ర ప్రసాద్ మద్యానికి బానిసయ్యాడు. ఈ క్రమంలో సోమవారం రాత్రి డబ్బుల కోసం భార్యతో గొడవ పడ్డాడు. డబ్బులు ఇవ్వలేదన్న కోపంతో మద్యం మత్తులో, కోట రామయ్య ఇంటి పక్కన కిటికీకి తాడుతో ఉరి వేసుకున్నాడు. నాగేంద్రకు భార్య వరలక్ష్మి, కుమారుడు ఘన శ్యాంప్రసాద్, కూతురు గౌతమి ఉన్నారు. రూరల్ పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించి, మృతదేహాన్ని కళ్యాణదుర్గం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

పాత ఫోన్‌లో కొత్త యాప్‌లు..!

సక్రమంగా పనిచేయని ఫోన్లు
నెట్‌వర్క్ అందక ఇక్కట్లు
గంటల తరబడి యాప్‌లతో అంగన్‌వాడీల కుస్తీ
పని చేయట్లేదంటూ వాపసు
కొత్తవి ఇవ్వాలని డిమాండ్



సెల్‌ఫోన్లు వాపసు చేసేందుకు చెన్నేకొత్తపల్లి ఐసీడీఎస్ కార్యాలయానికి వచ్చిన అంగన్‌వాడీలు (ఫైల్)

ధర్మవరం, ఆగస్టు 5(ఆంధ్రజ్యోతి): పాత ఫోన్లలో కొత్త యాప్‌లతో అంగన్‌వాడీలకు కష్టాలు మొదలయ్యాయి. ఎన్నికల ముందు అంగన్‌వాడీలకు యాప్‌లతో పనిలేకుండా చేస్తామని చెప్పిన కూటమి నేతలు అధికారంలోకి వచ్చాక మాట మార్చారు. గతంలో ఉన్న యాప్‌లకు తోడు బాల సంజీవని 2.0 వర్షన్‌తో పనిభారం మోపారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు రేషన్ సరుకులను మరింత పకడ్బందీగా పంపిణీ చేయాలంటూ ప్రభుత్వం యాప్‌లో మార్పులు, చేర్పులు చేసింది. అప్పటినుంచి అంగన్‌వాడీలకు యాప్ కష్టాలు మొదలయ్యాయి. ప్రభుత్వం ప్రవేశపెట్టిన యాప్‌లు మొబైల్ ఫోన్లలో ఇన్‌స్టాల్ కాక అవస్థలు పడుతున్నారు. యాప్‌ల నిర్వహణలో సమస్యలను పరిష్కరించకుండా లబ్ధిదారులకు సరుకులు పంపిణీ చేయాలని ఒత్తిడి చేస్తుండటంతో కార్యకర్తలు ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వం తాజాగా బాలసంజీవని 2.0 వర్షన్‌తో కొత్తయాప్‌లు అందుబాటులోకి తీసుకొచ్చింది. వాటిలో కార్యకర్తలు, హెల్పర్లు, ఫొటో క్యాప్చర్ చేసి గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు పౌష్టికాహారం పంపిణీ చేయాల్సి ఉంది. ఈ ప్రక్రియలో తరచూ సాంకేతిక సమస్యలు తలెత్తుతుండడంతో పౌష్టికాహార పంపిణీలో ఇబ్బందులు పడుతున్నారు. ఒక్కో పనిని మూడు యాప్‌లలో అప్‌లోడ్ చేయాల్సి వస్తుండడం, యాప్‌లో సాంకేతిక లోపం కారణంగా పనిచేయకపోవడంతో అవస్థలు పడుతున్నారు. అంగన్‌వాడీ కార్యకర్తల వేతనానికి ఫేస్‌యాప్‌తో ముడిపెట్టారు. ఫేస్‌యాప్ వేసిన రోజులకు మాత్రమే వేతనం వస్తుంది. సాంకేతిక సమస్య తలెత్తి ఆ రోజు యాప్‌లో నమోదు కాకపోతే కట్ అవుతుంది. ప్రభుత్వం కోరిన సమాచారాన్ని యాప్‌ల ద్వారా ఇవ్వడం, రికార్డులు రాయడం, టేక్‌హోం రేషన్ పంపిణీ, ప్రతినెలా 1 నుంచి 5వతేదీ వరకు పిల్లల బరువు పరిశీలించడంవంటి పనులు చేయాల్సి ఉంటుంది. రూ.11,500 గౌరవ వేతనం ఇస్తూ నెలంతా తమతో వెట్టిచాకిరీ చేయిస్తున్నారని మండిపడుతున్నారు. కనీస వేతనం అమలు చేయాలని కోరుతున్నారు.

సెల్‌ఫోన్లు వాపసు

సీడీపీఓ కార్యాలయాల్లో పాత ఫోన్లను అంగన్‌వాడీలు తిరిగి ఇచ్చేశారు. ఫోన్లు సరిగా పని చేయని, నెట్‌వర్క్ సరిగా లేని సిమ్‌లు ఇచ్చారని వారు వాపోయారు. మంచి ఫోన్లు ఇవ్వాలనీ, అప్పటి వరకు ఆన్‌లైన్ వర్క్ చేయమని అంగన్‌వాడీలు పేర్కొన్నారు. ఆ మేరకు ఐసీడీఎస్ ఉన్నతాధికారులకు వినతిపత్రాలు అందజేశారు.

వారంలో కొత్త ఫోన్లు అందజేస్తాం

ఫోన్లు సక్రమంగా పనిచేయట్లేదని అంగన్‌వాడీలు వాపసు చేస్తున్న విషయం వాస్తవమే. విషయాన్ని ప్రభుత్వానికి తెలియజేశాం. కొత్తఫోన్ల కొనుగోలు కోసం ప్రభుత్వం.. ఆర్థిక శాఖ ఆమోదానికి పంపింది. త్వరలో అప్రూవల్ అవుతుందని మెసేజ్‌లు కూడా వచ్చాయి. వచ్చే వారంలో కొత్త ఫోన్లను ప్రభుత్వం అందజేస్తుంది.

-ప్రమీల, పీడీ, ఐసీడీఎస్

ఆరితేరిన దొంగల పనేనా?

పోలీసులకు సవాల్‌గా బ్యాంకు చోరీ కేసు
ఆధారాల కోసం ముమ్మర దర్యాప్తు
నాలుగు రాష్ట్రాలకు.. ఎనిమిది బృందాలు



లాకర్‌ను పరిశీలిస్తున్న ఎస్పీ, డీఎస్పీ

హిందూపురం, ఆగస్టు 5(ఆంధ్రజ్యోతి): మండలంలోని తూమకుంట చెక్‌పోస్టులో గతనెల 26న అర్ధరాత్రి బ్యాంకులో భారీ చోరీ కేసులో నేటికీ ఎలాంటి ఆధారమూ దొరకలేదు. దీనిని బట్టి చూస్తే పక్కా ప్రొఫెషనల్స్ చోరీ చేసినట్లు తెలుస్తోంది. 592 మంది ఖాతాదారులు తాకట్టు పెట్టిన సుమారు రూ.10కోట్ల విలువచేసే బంగారం చోరీ చేసుకెళ్లారు. ఈ ఘటన వెలుగులోకి వచ్చాక పోలీసులు రంగప్రవేశం చేసి వివరాలు సేకరించారు. ఘటనాస్థలంలో ఆధారాలు లభించకుండా దొంగలు జాగ్రత్త పడ్డారు. చోరీకి పాల్పడినది ఉత్తరాది ముఠా అయి ఉంటుందన్న కోణంలో దర్యాప్తు ముమ్మరం చేశారు.

సవాల్‌గా మారిన కేసు

ఇంత పెద్దమొత్తంలో బంగారాన్ని చోరీ చేసుకెళ్లడం జిల్లాలో ఇదే ప్రథమమని చెప్పవచ్చు. దీంతో కేసును పోలీసులు సవాల్‌గా తీసుకున్నారు. చోరీ వెలుగులోకి వచ్చిన 28వ తేదీ నుంచి పోలీసు అధికారులు ముమ్మర దర్యాప్తు చేపట్టారు. కేసును త్వరగా ఛేదించాలని ఉన్నతాధికారుల నుంచి ఒత్తిడి వస్తోంది. దీంతో డీఐజీ, ఎస్పీ రోజూ పర్యవేక్షిస్తున్నారు. డీఎస్పీ మహేష్ బ్యాంకుతోపాటు పరిసరాలు, చుట్టుపక్కల ప్రాంతాల్లో సీసీ టీవీ ఫుటేజీని పరిశీలిస్తున్నారు. తూమకుంట చెక్‌పోస్టు నుంచి బెంగళూరుకు వెళ్లే ప్రధాన రహదారిలో సుమారు 40కి.మీ. దూరంగా రోడ్డుపక్కనున్న సీసీ టీవీ ఫుటేజీని చూస్తున్నారు. హిందూపురం, లేపాక్షి, మడకశిర, పెనుకొండ, తుమకూరు జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో కూడా దర్యాప్తు చేస్తున్నారు. చోరీకి ముందు అలాంటి వ్యక్తులు బ్యాంకులోకి వచ్చి, వెళ్లారా అనే కోణంలో ఆరాతీస్తున్నారు. రెక్కీ నిర్వహించిన తరువాతే ఇంతపెద్ద చోరీ చేస్తారని పోలీసులు అనుమానిస్తున్నారు. దుండగులు ఎటువైపు నుంచి వచ్చారో తెలుసుకునే పనిలో పోలీసులు ఉన్నారు. వారు ఎలాంటి వాహనాలు ఉపయోగించారు అన్నది సీసీ టీవీ ఫుటేజీలో దొరక్కపోవడంతో పోలీసులు తలలు పట్టుకుంటున్నారు. నెలరోజుల సీసీ టీవీ ఫుటేజీని పరిశీలిస్తున్నారు. ఈ తరహాలో చోరీ చేసిన ప్రాంతాలను గుర్తించి అక్కడి పోలీసులను ఆరాతీస్తున్నారు.

నాలుగు రాష్ట్రాలకు బృందాలు..

బ్యాంకు చోరీ కేసును ఛేదించేందుకు గతనెల 28న ఆరు బృందాలను మూడు రాష్ట్రాలకు పంపారు. మరో రెండు బృందాలు ఇంకో రాష్ట్రానికి వెళ్లాయి. మరికొంతమంది పోలీసులు ఇక్కడే ఉండి వారికి ఎప్పటికప్పుడు సమాచారం చేరవేస్తున్నారు. ఇందులో కర్ణాటక, తమిళనాడు ఢిల్లీ, ఒడిశా, అసోం రాష్ట్రాల్లో ఆరాతీస్తున్నట్లు సమాచారం. చోరీకి వచ్చిన నిందితుడు అలార్మ్ వైర్లు కత్తిరించే సమయంలో సీసీ కెమెరాలో రికార్డయిన ఫొటోలను ఇతర రాష్ట్రాల పోలీసులకు పంపించారు. ఈ తరహా వ్యక్తి ఏ రాష్ట్రంవారో కనుక్కునే పనిలో నిమగ్నమయ్యారు. మొదట ఏ రాష్ట్రానికి చెందినవాడో గుర్తిస్తే అతడిని పట్టుకోవచ్చని పోలీసులు భావిస్తున్నారు. ఉన్నతాధికారుల నుంచి కేసుపై ఒత్తిడి పెరగడంతో రోజు రోజుకు పోలీసుల్లో టెన్షన్ పుంజుకుంటుంది. దీనిపై డీఎస్పీ మహేష్‌ను మంగళవారం అడగ్గా.. ఇప్పటి వరకు ఎలాంటి ఆధారం దొరకలేదన్నారు. ఇతర రాష్ట్రాలకు వెళ్లిన బృందాలు తీవ్రంగా శ్రమిస్తున్నాయన్నారు.

పేదల సంక్షేమానికి అహర్నిశలు శ్రమిస్తా

ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు
బంజారా మహిళలతో కలిసి పుట్టినరోజు వేడుకలు
ప్రతి ఇంటికి నెలకు సరిపడా
నిత్యావసర సరుకుల పంపిణీ
పండుగలా సాగిన వేడుకలు



ఎమ్మెల్యే అమిలినేనికి కేక్ తినిపిస్తున్న బంజారా మహిళలు

కళ్యాణదుర్గం, ఆగస్టు 5(ఆంధ్రజ్యోతి): పేదల సంక్షేమానికి అహర్నిశలు శ్రమిస్తానంటూ ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు అన్నారు. మంగళవారం ఎమ్మెల్యే పుట్టిన రోజు వేడుకలను పట్టణంతోపాటు, మారుమూల గ్రామాల్లో సైతం పండుగలా నిర్వహించారు. మండలంలోని నుసికొట్టాల తండాలో బంజారా మహిళల మధ్య ఎమ్మెల్యే కేక్ కట్ చేసి, వేడుకలు జరుపుకున్నారు. ఇదే గ్రామంలో ప్రతి ఇంటికి నెలకు సరిపడా నిత్యావసర సరుకులు, మిక్సీని అందజేశారు. మినరల్ వాటర్ ప్లాంట్‌ను సొంత డబ్బుతో ఏర్పాటుచేసి, ప్రారంభించారు. గ్రామానికి ఐదు కిలోమీటర్ల తారురోడ్డు, రూ.20 లక్షలతో విద్యుత్ స్తంభాలను మార్చి ఇబ్బందులు లేకుండా చేశారు. పట్టణంలోని సాయిబాబా దేవాలయంలో 101 టెంకాయలు కొట్టి, ప్రత్యేక పూజలు చేశారు. నాయీబ్రాహ్మణులు, ముస్లింలు, స్వర్ణకారుల సంఘం, వాల్మీకి సోదరులు, ప్రజావేదిక వద్ద పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఏర్పాటుచేసిన బర్త్‌డే కేక్‌లను ఎమ్మెల్యే కట్ చేసి, స్వీట్లను పంచిపెట్టారు. ఆయాశాఖల ఉన్నతాకారులు, సిబ్బంది.. ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపారు. పెద్దఎత్తున రక్తదాన శిబిరాన్ని ఏర్పాటుచేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నియోజకవర్గాన్ని అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్‌గా మార్చి, వెనకబడ్డ ప్రాంతం అనే పదాన్ని చెరిపేస్తానన్నారు. బీటీపీ కాలువ పనులను పూర్తి చేసి, నియోజకవర్గంలోని 114 చెరువులకు నీరు అందించడమే ప్రధాన లక్ష్యమన్నారు.

15 వరకు హర్ ఘర్ తిరంగా

ఇన్‌చార్జి కలెక్టర్ శివనారాయణశర్మ

అనంతపురం కలెక్టరేట్, ఆగస్టు 5(ఆంధ్రజ్యోతి): ఆజాదికా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా ఈనెల 5 నుంచి 15 వరకు హర్ ఘర్ తిరంగ ప్రచారాన్ని ఘనంగా నిర్వహించాలని జిల్లా ఇన్‌చార్జ్ కలెక్టర్ శివనారాయణ శర్మ సూచించారు. ఈ మేరకు మంగళవారం ఓ ప్రకటన విడుదల చేశారు. అన్ని శాఖలతో సమన్వయం కోసం జిల్లా పర్యాటక అధికారి ఈ కార్యక్రమానికి నోడల్ అధికారిగా వ్యవహరిస్తారన్నారు. షెడ్యూల్ ప్రకారం ప్రభుత్వ సూచనలు పాటిస్తూ గ్రామ, మండల, జిల్లా స్థాయిలో హర్ ఘర్ తిరంగ కార్యక్రమాన్ని నిర్వహించాలని సూచించారు. ఈనెల ఆరో తేదీ దేశభక్తి గీతాల ఆలపన, దేశభక్తి నాటకం/మోనో యాక్షన్ ప్రదర్శనలు, పాఠశాలలు, కళాశాలల్లో తిరంగ గీతం వినిపించడం, తిరంగ ప్రేరేపిత కళతో పాఠశాలల గోడలు, బోర్డులను అలంకరించడం, పాఠశాలలు, అన్ని బహిరంగ ప్రదేశాలలో తిరంగ ప్రదర్శన, తిరంగ చరిత్రపై క్విజ్ విద్య కార్యక్రమాలు నిర్వహించడం, తిరంగ రాఖీ తయారీ పోటీలు, వర్క్‌షాప్‌లు త్రివర్ణ ట్రెడ్‌తో కూడిన ఏదైనా కార్యాచరణ చేపట్టాలన్నారు. డీపీఓ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలను చేపట్టాలన్నారు. ఈనెల 7న డీఆర్డీఏ ఆధ్వర్యంలో తిరంగా ర్యాలీలు నిర్వహించాలన్నారు. ఈనెల 8న అనంతపురంలో రన్/మారథాన్‌తో తిరంగ కచేరీ నిర్వహణ తదితరాలు నిర్వహించాలన్నారు. ఆగస్టు 15న జరిగే వేడుకలకు జాతీయ జెండా ఎగురవేయాలని, వీటీసీ డీఎస్డీఓ ఆధ్వర్యంలో చేపట్టాలన్నారు. ఈనెల 11న టాప్ 10 వలంటీర్లను ఆహ్వానించాలన్నారు. అన్ని ప్రభుత్వ భవనాలు, స్మారక చిహ్నాలు, వంతెనలు, మార్కెట్లు, హోటళ్లు, ఆనకట్టలు, వీధులకు మూడు రంగుల లైటింగ్, అలంకరణలు చేయాలన్నారు. ఈనెల 12న 2023లో నిర్మించిన శిలాఫలకాల వద్ద స్థానిక నాయకులు, ఎన్ఆర్ఈజీఎస్ వేతనదారులతో జాతీయ జెండా ఎగురవేయడం ప్రారంభించాలన్నారు. డ్వామా వీటిని మానిటర్ చేయాలన్నారు. ఈనెల 13న తిరంగ నివాళి...స్థానిక కార్యక్రమాలు, తిరంగ ర్యాలీలు ధైర్యవంతులైన హృదయాలను/స్వాతంత్ర్య సమరయోధులను, వారి కుటుంబాలను గౌరవించాలన్నారు. 14న మండల, గ్రామ/వార్డు కార్యదర్శులతో తిరంగ యాత్రను డీపీఓ నిర్వహించాలన్నారు. ఈనెల 15న జిల్లాలోని అన్ని విభాగాలు జాతీయ జెండాను ఎగురవేయాలన్నారు. జిల్లాలో హర్‌ఘర్ తిరంగ కార్యక్రమాలను విజయవంతం చేయాలన్నారు.

గుంతకల్లు మీదుగా రెండు ప్రత్యేక రైళ్లు

గుంతకల్లు, ఆగస్టు 5 (ఆంధ్రజ్యోతి): ప్రయాణికుల రద్దీని తగ్గించడానికి గుంతకల్లు రైల్వే డివిజన్ మీదుగా రెండు ప్రత్యేక రైళ్లను నడపనున్నట్లు రైల్వే అధికారులు మంగళవారం ప్రకటనలో తెలిపారు. బెంగళూరు-బీదర్ (06519) ప్రత్యేక రైలు ఈ నెల 14న బెంగళూరులో రాత్రి 9-15 గంటలకు బయల్దేరి మరుసటి రోజు ఉదయం పదకొండున్నరకు బీదర్‌కు చేరుకుంటుందన్నారు. దీని తిరుగు ప్రయాణపు రైలు (06520) ఈ నెల 15న బీదర్‌లో మధ్యాహ్నం రెండున్నరకు బయల్దేరి మరుసటిరోజు ఉదయం నాలుగున్నరకు బెంగళూరుకు చేరుతుందన్నారు. ఈ రైలు యల్హంక, హిందూపురం, ధర్మవరం, అనంతపురం, గుంతకల్లు, ఆదోని, మంత్రాలయం రోడ్, రాయచూరు, క్రిష్ణా, యాద్గిర్, షాహాబాద్, కలబురగి, హోమ్నాబాద్ స్టేషన్ల మీదుగా బీదర్‌కు వెళ్తుందన్నారు. అలాగే కోయంబత్తూరు-జైపూర్ ప్రత్యేక వీక్లీ రైలు ఈనెల 7 నుంచి సెప్టెంబరు 4 వరకూ గురువారాలలో కోయంబత్తూరులో ఉదయం రెండున్నరకు బయల్దేరి రెండో రోజు (శని వారాలలో) మధ్యాహ్నం 1-25 గంటలకు జైపూర్‌కు చేరుతుందన్నారు. దీని తిరుగు ప్రయాణపు రైలు (06182) ఈనెల 10 నుంచి సెప్టెంబరు ఏడు వరకూ ఆదివారాలలో రాత్రి 10-05 గంటలకు జైపూర్‌లో బయల్దేరి మూడో రోజు (బుధవారాలలో) ఉదయం ఎనిమిదిన్నరకు కోయంబత్తూరుకు చేరుకుంటుందన్నారు. ఈ రైలు తిరుప్పూర్, ఈరోడ్, సేలం, జోలార్‌పట్టై, కాట్పాడి, రేణిగుంట, కడప, యర్రగుంట్ల, గుత్తి, డోన్, కర్నూలు సిటీ, గద్వాల, మహబూబ్‌నగర్, కాచిగూడ, కామారెడ్డి, నిజామాబాద్, ముద్‌ఖేడ్, నాందేడ్, పూర్ణా, హింగోలి, వాసిం, అకోలా, భూసావల్, జల్‌గావ్, నందుర్‌బర్, ఉద్నా, భరుచ్, బడోదర, గోద్రా, రత్లం, జవోరా, మండ్‌సర్, నిమచ్, చిత్తౌర్‌ఘర్, చందేరియా, భిల్వారా, బిజయ్‌నగర్, నాసిరాబాద్, అజ్మీర్, కిష్ణఘర్ స్టేషన్ల మీదుగా జైపూర్‌కు చేరుకుంటుందన్నారు.

గుర్తుతెలియని వ్యక్తి మృతి

తాడిపత్రి, ఆగస్టు 5(ఆంధ్రజ్యోతి): మండలంలోని రావివెంకటాంపల్లి సమీపంలో సోమవారం రాత్రి గుర్తుతెలియని వాహనం ఢీకొని దాదాపు 30 సంవత్సరాల గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందినట్లు రూరల్ ఎస్ఐ కాటమయ్య తెలిపారు. గుర్తుతెలియని వ్యక్తి సోమవారం రాత్రి నడుచుకుంటూ రోడ్డు దాటుతున్న సమయంలో గుర్తు తెలియని వాహనం ఢీకొట్టింది. దీంతో ఆయన అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడు పట్టీలు గల టీషర్టు, జీన్స్‌ప్యాంట్ ధరించినట్లు ఎస్ఐ తెలిపారు. వివరాలు తెలిసిన వారు రూరల్ పోలీస్‌స్టేషన్‌లో సంప్రదించాలని కోరారు.

మోసంపై ఫిర్యాదు

తాడిపత్రి, ఆగస్టు 5(ఆంధ్రజ్యోతి): మాయమాటలతో తమ నుంచి రూ.8 లక్షలు కాజేశారని పట్టణ సమీపంలోని గన్నెవారిపల్లికాలనీకి చెందిన ఇద్దరు మహిళలు ఫిర్యాదు చేసినట్లు రూరల్ ఎస్ఐ ధరణీబాబు తెలిపారు. కొంతకాలంగా కొందరు వ్యక్తులు మీ ఇంటిలో సరిగా లేదు, ఆర్థికంగాను, ఆరోగ్యంగా ఇబ్బంది పడుతున్నారని బాధితులకు ఫోన్‌లో చెప్పారు. మీరు డబ్బులు ఇస్తే తమ ఇంటిలో ఉన్న సమస్యలు తొలగించి, అంతా బాగు చేస్తామని నమ్మబలికారు. ఈక్రమంలో రెండునెలల కిందట రూ.4లక్షలు, ఈ మధ్యకాలంలో మరో రూ.4లక్షలు ఫోన్‌పే ద్వారా వేయించుకొన్నారని తెలిపారు. ఆ తర్వాత ఫోన్ పనిచేయడం లేదని బాధితులు వాపోయారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

రాష్ట్రస్థాయి అవార్డులకు దరఖాస్తు చేసుకోండి

కొత్తచెరువు, ఆగస్టు 5(ఆంధ్రజ్యోతి): జిల్లాలోని ఉన్నతపాఠశాలల ప్రధానోపాధ్యాయులు, స్కూల్ అసిస్టెంట్లు, ఎస్జీటీలు రాష్ట్రస్థాయి అవార్డులకు దరఖాస్తు చేసుకోవాలని డీఈఓ క్రిష్టప్ప మంగళవారం ప్రకటనలో తెలిపారు. ఈనెల 8లోగా పూర్తి చేసిన దరఖాస్తులను ఎంఈఓ కార్యాలయంలో అందజేయాల్సి ఉంటుందన్నారు. పదేళ్ల సర్వీసు ఉన్న వారు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ప్రైవేటు తప్పా అన్ని మేనేజ్‌మెంట్ పాఠశాలల్లో పని చేస్తున్న టీచర్లు దరఖాస్తు చేసుకోవచ్చునని తెలిపారు.

18న జిల్లాస్థాయి యోగా టోర్నమెంట్

గుంతకల్లు టౌన్, ఆగస్టు 5(ఆంధ్రజ్యోతి): జిల్లాస్థాయి యోగా టోర్నమెంట్‌ను పట్టణంలోని మాంటిస్సోరి హైస్కూల్‌లో ఈనెల 18న నిర్వహించనున్నట్లు యోగా సంఘం జిల్లా కార్యదర్శి మనోహర్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోటీలను 8నుంచి 45 సంవత్సరాల పైబడిన బాల, బాలికలు, మహిళ, పురుషుల విభాగంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో ఉత్తమ ప్రతిభ కనబరిచినవారు ఆగస్టు చివరి వారంలో వెస్ట్ గోదావరి జిల్లా వేదికగా జరిగే 50వ రాష్ట్రస్థాయి సబ్ జూనియర్, సీనియర్ బాల, బాలికల పోటీల్లో జిల్లా తరఫున పాల్గొంటారన్నారు. వివరాలకు సెల్:9398014919, 9590633388 నెంబర్లను సంప్రదించాలన్నారు.

టమోటా కిలో రూ.47

అనంతపురంరూరల్, ఆగస్టు 5(ఆంధ్రజ్యోతి): స్థానిక కక్కలపల్లి టమోటా మార్కెట్‌లో కిలో టమోటా గరిష్ఠంగా రూ.47తో అమ్ముడుపోయినట్లు రాప్తాడు మార్కెట్ యార్డు కార్యదర్శి రూప్‌కుమార్ తెలిపారు. మంగళవారం మార్కెట్‌కు 3,750 టన్నుల టమోటా కాయలు వచ్చాయని పేర్కొన్నారు. కిలో కనిష్ఠ ధర రూ.30, సరాసరి ధర రూ.40తో విక్రయాలు జరిగాయన్నారు.

న్యూస్ బాక్స్

ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు



అలంకరణలో పాలపాటిదిన్నె ఆంజనేయస్వామి

నల్లచెరువు, ఆగస్టు 5 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని పాలపాటిదిన్నె ఆంజనేయ స్వామికి శ్రావణ మంగళవారం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. పలువురు భక్తులు స్వామిని దర్శించుకుని ముక్కులు తీర్చుకున్నారు. భక్తులకు ఆలయ అర్చకులు తీర్థప్రసాదాలు అందించారు.

లేఅవుట్ల క్రమబద్ధీకరణకు అవకాశం

● మున్సిపల్ కమిషనర్ క్రాంతికుమార్

పుట్టపర్తి, ఆగస్టు 5(ఆంధ్రజ్యోతి): అనుమతి లేకుండా లే అవుట్లు వేసి అమ్మకాలు చేపట్టిన వాటి క్రమబద్ధీకరణకు ప్రభుత్వం అవకాశం కల్పించిందని, సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ క్రాంతికుమార్ మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. అనుమతులు లేకుండా వేసిన లేఅవుట్లు, నిర్మించిన పక్కా గృహాల కోసం ప్రభుత్వం రెగ్యులరైజేషన్ స్కీం ప్రభుత్వం తెచ్చింద న్నారు. సంబంధిత వ్యక్తులు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. మున్సి పాలిటీ పరిధిలో అనుమతులు లేకుండా వేసిన 23 లేఅవుట్లను గుర్తించామని, వీటికి ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఫీజు చెల్లించి క్రమబద్ధీకరణ చేసుకోవాలన్నారు. ఈనెల 4వ తేదీ నుంచి ఆన్‌లైన్ పోర్టల్ అందుబాటులో ఉందని తెలిపారు.

మైనార్టీ రుణాలకు దరఖాస్తుల ఆహ్వానం

గాండ్లపెంట, ఆగస్టు 5(ఆంధ్రజ్యోతి): మైనార్టీ రుణాల కోసం దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీఓ వెంకటరామిరెడ్డి మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీ కార్పొరేషన్ ద్వారా అందించే రుణాలకు సంబంధించి ఎంఎస్ఎంఈ కింద ఆర్థిక చేయూత అందించేందుకు ఏపీఎస్ఎంఎఫ్‌సీ వారు దరఖాస్తులు తీసుకుంటున్నట్లు తెలిపారు. మండలంలోని మైనార్టీ, దూదెకులానికి చెందిన వారై, 21నుంచి 55 సంవత్సరాల వారు అర్హులన్నారు. సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ కోరారు

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీ

కదిరి అర్బన్, ఆగస్టు 5(ఆంధ్రజ్యోతి): రూరల్ పరిధిలోని పట్నం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ నాగేంద్రనాయక్ మంగళవారం తనిఖీ చేశారు. ఆరోగ్య కేంద్రంలో అందుతున్న సేవలపై రోగులను అడిగి తెలుసు కున్నారు. సిబ్బందితో సమావేశం నిర్వహించారు. సూచనలు, సలహాలు ఇచ్చారు. వైద్యాధికారి డాక్టర్ వినోద్‌కుమార్, సీహెచ్ఓ లక్ష్మీదేవమ్మ, సూపర్‌వైజర్లు పద్మజ, విజయశేఖర్, సిబ్బంది పాల్గొన్నారు.

నానో యూరియా వాడండి: ఏడీఏ

తనకల్లు, ఆగస్టు 5(ఆంధ్రజ్యోతి): రైతులు సాగుచేసిన పంటకు నానో యూరియా వాడాలని వ్యవసాయ శాఖ ఏడీ సనావుల్లా సూచించారు. ఆయన మంగళవారం మండల కేంద్రంలోని రైతు సేవా కేంద్రంలో రైతులతో సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ పథకాలు పచ్చరొట్ట ఎరువులు, నానో యూనియా గురించి తెలిపారు. మొక్కజొన్న పంటలో కత్తెర పురుగు నివారణ తదితర అంశాలపై వివరించారు. అనంతరం తనకల్లు వద్ద రైతు దేశాయి గణేష్‌రెడ్డి సాగుచేసిన మొక్కజొన్న పంటను పరిశీలించారు. ఏఓ భారతి, రైతు సేవా కేంద్రం సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

అన్నదాత సుఖీభవ రాకపోతే సంప్రదించండి : ఏఓ

నంబులపూలకుంట, ఆగస్టు 5(ఆంధ్రజ్యోతి): 'అన్నదాత సుఖీభవ' అందని మండలంలోని రైతులకు ఆయా గ్రామాల్లోని రైతు సేవాకేంద్రాలు, మండలకేంద్రంలోని వ్యవసాయ కార్యాలయంలో సంప్రదించాలని ఏఓ లోకేశ్వర్‌రెడ్డి సూచించారు. ఆయన మంగళవారం పి.కొత్తపల్లి, బందారుచెట్లపల్లిల్లో 'పొల పిలుస్తోంది' కార్యక్రమం నిర్వహించారు. అన్నదాత సుఖీభవకు సంబంధించి ఎన్‌పీసీఐ లింక్ యాప్ పెండింగ్‌లో ఉన్న 255మంది రైతులు వారి బ్యాంక్ ఖాతాకు ఆధార్ నంబర్ లింక్ చేయించుకోవాలని సూచించారు. రెండు స్కీమ్‌లలో లబ్ధిపొందని రైతులు పట్టాదారు పాస్తపుస్తకం, ఆధార్ జిరాక్స్ తీసుకుని రైతు సేవ కేంద్రాల్లో ఇవ్వాలన్నారు. ఏఈఓ క్రిష్ణానాయక్, ఆఫియా, కార్తీక్, రైతులు పాల్గొన్నారు.

విభిన్న ప్రతిభావంతులకు వైద్య శిబిరం

కదిరి, ఆగస్టు 5(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని భవిత కేంద్రంలో మంగళవారం విభిన్న ప్రతిభావంతులకు అసెస్‌మెంట్ మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కోఆర్డినేటర్ ఆనంద్‌బాబు, ఎంఈఓలు చెన్నక్రిష్ణ, ఓబులరెడ్డి, రమణ పాల్గొన్నారు. ఈ మెడికల్ క్యాంపులో 193మంది విభిన్న ప్రతిభావంతులు హాజరైనట్లు తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్లు, పిల్లలు, తల్లులు పాల్గొన్నారు.

కొత్త పోలీసు ఉద్యోగులకు సన్మానం



ఎంపికైన వారిని సన్మానిస్తున్న దృశ్యం

తాడిమర్రి, ఆగస్టు 5 (ఆంధ్రజ్యోతి): ఇటీవల వెలువడిన పోలీసు కానిస్టేబుళ్ల ఫలితాల్లో తాడిమర్రి మండలం నుంచి ఎంపికైన వారిని స్థానిక గ్రంథాలయ అధికారి శీనానాయక్, ఎస్ఐ క్రిష్ణవేణి సత్కరించారు. ఎంపికైన మొత్తం తొమ్మిది మంది శ్రీకాంత్, ఓంకార్, వినోద్, దేవేంద్రగౌడ్, వీరేంద్ర, సునీల్‌కుమార్, కిరణ్‌కుమార్‌ను సన్మానించారు. స్థానిక గ్రంథాలయంలోని పుస్తకాలను చదివి ఈ ఉద్యోగాలకు ఎంపిక కావడం పట్ల వారు అభినందించారు.

మార్కెట్‌యార్డు చైర్‌పర్సన్‌కు...



అనసూయమ్మ దంపతులను సన్మానిస్తున్న బలిజ సంఘం నాయకులు

కదిరి అర్బన్, ఆగస్టు 5(ఆంధ్రజ్యోతి): స్థానిక మార్కెట్‌యార్డు చైర్‌పర్సన్‌గా నియమితు రాలైన మేకలచెరువు అనసూయమ్మను మంగళవారం పట్టణంలోని ఆర్‌అండ్‌బీ బంగ్లాలో బలిజయువజన సంఘం(రాయల్ పీపుల్స్ ఫ్రంట్) ఆధ్వర్యంలో సన్మానించారు. జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జ్ భైరవప్రసాద్, సంఘం నాయకులు శివశంకర్, చిన్నప్పరెడ్డి, ఎర్రమశెట్టి రమేష్ బాబు, గరుడాల రమణా, ఆదునుకోట రమేష్, నాగరాజు, మోహన్, సురేష్, తుమ్మల రవి, బాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

ధర్మవరం, ఆగస్టు 5(ఆంధ్రజ్యోతి): పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత అందరిపై ఉందని వివేకానంద డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ భాస్కర్‌రెడ్డి, డైరెక్టర్ బాలం లక్ష్మీ నారాయణరెడ్డి, ప్రిన్సిపాల్ కరణం హర్షవర్ధన్ పేర్కొన్నారు. స్వచ్ఛతా వారోత్సవాల లో భాగంగా మంగళవారం కళాశాల ఆవరణంలో విద్యార్థులు వివిధ రకాల మొక్కలు నాటారు. కళాశాల ఇన్‌చార్జ్ రమేశ్, అధ్యాపకులు శిరీష, హరీశ్, కృష్ణయ్య పాల్గొన్నారు.

విద్యుత్ పరికరాలు అమ్మేస్తున్నాడు

● ఓ ఉద్యోగిపై మండల ప్రజల ఆరోపణ



కొత్తచెరువు, ఆగస్టు 5(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని ట్రాన్స్‌కో కార్యాలయం పరిధిలో విధులు నిర్వహిస్తున్న ఓ ఉద్యోగి అక్రమాలకు పాల్పడుతున్నట్లు ప్రజలు బహిరంగంగా చర్చించుకుంటున్నారు. విద్యుత్ పరికరాలను, విద్యుత్ స్తంభాలను వాటికి ఉన్న అల్యూమిని యమ్ వైర్లను అందినకాటికి అమ్ముకుని సొమ్ముచేసుకుంటున్నట్లు ఆ శాఖలోని కొందరు బహి రంగంగానే చర్చించుకుంటున్నారు. కూలిపోతాయన్న నెపంతో ఆ ఉద్యోగి మండల కేంద్రంలోని మఠం వీధిలోని రెండు ఇనుప విద్యుత్ స్తంభాలను, వాటికున్న అల్యూమినియం వైరును తొలగించి అమ్ముకున్నట్లు ఆ వీధిలోని ప్రజలు ఆరోపిస్తున్నారు. విద్యుత్ లైన్లను తొలగించ డంతో ఆ వీధిలో విద్యుత్ సరఫరా నిలిచిపోయిందని, దీంతో తాము వంద మీటర్ల దూరంలో ఉన్న విద్యుత్ స్తంభాల నుంచి ఇళ్లకు కరెంటు తీసుకున్నామని కాలనీ వాసులు పేర్కొంటు న్నారు. తొలగించిన రెండు స్తంభాల స్థానంలో కొత్తవాటిని ఏర్పాటు చేసి, లైన్ లాగాలని ఆ ఉద్యోగిని ఎన్నిసార్లు అడిగినా పెడచెవిన పెడుతున్నారని వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మండల కేంద్రంలో చాలాచోట్ల ఇనుప విద్యుత్ స్తంభాలను వాటిని మార్చే నెపంతో ఆయన తొలగించాడని చెబుతున్నారు. ఇప్పటివరకు అలా తొలగించిన 50దాకా స్తంభాలను అమ్ముకున్నారని ఆ శాఖ వర్గాల ద్వారా తెలుస్తోంది. అలాగే కొన్ని ఇనుప విద్యుత్ స్తంభాలను దర్గాలోని ఈద్గా వద్ద భద్రపరచి అమ్మకాలు జరుపుతున్నట్లు సమాచారం. కంచే చేను మేసిన చందంగా కొత్తచెరువులో ఆ ఉద్యోగి తీరు తయారైందని మండల ప్రజలే బహిరంగంగా అంటున్నారు.

ఈ విషయంపై ట్రాన్స్‌కో ఏఈ వెంకటేశ్‌నాయక్‌ను వివరణ కోరగా... ట్రాన్స్‌కోకు సంబంధించిన పరికరాలు, స్తంభాలను అమ్ముకున్నట్లు తెలిస్తే బాధ్యులపై ఉన్నతాధికారులకు తెలియజేసి, శాఖాపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. మఠం వీధిలో పరిశీలించి, విచారణ చేపడుతామన్నారు. ఎవరైతే స్తంభాలను, వైర్లను అమ్ముకున్నారో వారిపై చర్యలు తీసుకుంటామని ఏఈ తెలిపారు.

హంద్రీనీవా నీరు వచ్చేలా చూడండి

● 'మీ సమస్య- మా బాధ్యత'లో పరిటాల శ్రీరామ్‌కు వినతి



యర్రాయపల్లిలో ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తున్న పరిటాల శ్రీరామ్

ధర్మవరం రూరల్, ఆగస్టు 5(ఆంధ్రజ్యోతి): తమ గ్రామానికి హంద్రీనీవా కాలువ ద్వారా సాగు, తాగునీరు వచ్చేలా చూడాలని మండలంలోని ఓబుళనాయునిపల్లి గ్రామస్థులు టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పరిటాలశ్రీరామ్‌కు వినతులు అందించారు. 'మీ సమస్య-మా బాధ్యత' కార్యక్రమాన్ని ఆయన మంగళవారం మండలంలోని ఓబుళనాయునిపల్లిలో నిర్వహించారు. ప్రజల నుంచి సమస్యలను అర్జీల రూపంలో స్వీకరించారు. గ్రామంలో దాదాపు 450బోర్లు ఉన్నా, చాలావాటిలో నీరు లేక పంటలు ఎండిపోతున్నాయని గ్రామస్థులు ఆయనకు విన్నవించారు. తమ గ్రామానికి హంద్రీనీవా ద్వారా నీరందించాలని కోరారు. మంత్రి నిమ్మల రామానాయుడు దృష్టికి తీసుకెళ్తానని శ్రీరామ్ తెలిపారు. అలాగే గ్రామానికి సత్యసాయి తాగునీటి పథకం, ఇతర సమస్యలు పరి ష్కరిస్తానని తెలిపారు. టీడీపీ నాయకులు మహేష్‌చౌదరి, పోతుకుం ట లక్ష్మన్న, మేకల రామాంజినేయులు, విజయసారథి, జంగం నరసింహులు, గడ్డంరాయుడు, కొమ్మినేని సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

● బత్తలపల్లి: మండల పరిధిలోని యర్రాయపల్లిలో మంగళవారం 'మీ సమస్యమా బాధ్యత' కార్యక్రమాన్ని పరిటాల శ్రీరామ్ నిర్వహించారు. ప్రజలు నుంచి వారి సమస్యలపై అర్జీలు స్వీక రించారు. అనంతరం ఇటీవల అనారోగ్యవతో మరణించిన అంగన్‌వాడీ కార్యకర్త ఇంటికి వెళ్లి, ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. టీడీపీ నాయకులు చల్లా శ్రీనివాసులు, జక్కంపూటి సత్యనారాయణ, రమణ, కేశవ, సూరి, కార్యకర్తలు పాల్గొన్నరు. మండలపరిధిలోని దంపెట్ల గ్రామంలో మండల కన్వీనర్ నారాయణరెడ్డి అధ్యక్షతన మీ సమస్య - మా బాధ్యత కార్యక్రమాన్ని నిర్వహించారు.

● ధర్మవరం: టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పరిటాలశ్రీరామ్ సూచన మేరకు ఏపీసీడ్స్ రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ కమతంకాటమయ్య, టీడీపీ పట్టణ అధ్యక్షుడు పరిశే సుధాకర్ ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలోని 6,9,10 వార్డులలో 'మీ సమస్యమా బాధ్యత' కార్యక్రమాన్ని నిర్వహించారు. టీడీపీ నాయకులు సంధారాఘవ, నాగూర్‌హుస్సేన్, చింతపులుసు పెద్దన్న, రాళ్లపల్లి షరీఫ్, అంబటి సనత్, కరెంటు ఆది, అస్లాం, తలారి బాబు, గంగారపు రవి, జింకా పురుషోత్తం, జింకల రాజన్న, చట్టా లక్ష్మీ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

● తాడిమర్రి: మండలంలోని మర్రిమాకులపల్లి, ఆత్మకూరు గ్రామాలలో మంగళవారం టీడీపీ మండల కన్వీనర్ కూచి రామ్మోహన్ ఆధ్వర్యంలో 'మీసమస్య- మా బాధ్యత' కార్యక్రమాన్ని నిర్వహించారు. నాయకులు జనార్దన్ పతకమూరి, ఉమ్మడి జిల్లా సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు గోనుగుంట్ల భూషణ్, హర్షవర్ధన్, పక్కీర్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి, రాజశేఖర్, శ్రీనివాసులు, సాయి, నరసింహారెడ్డి పాల్గొన్నారు.

'అక్రమ ప్లాట్లతో ప్రభుత్వ ఆదాయానికి గండి'

ధర్మవరం, ఆగస్టు 5(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని యశోద స్కూల్ పక్కన వ్యవసాయ భూముల్లో అక్రమ లేఅవుట్ వేసి ప్లాట్లను విక్రయిస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండికొడు తున్నారని టీడీపీ మాజీ కౌన్సిలర్ తలారి చంద్రమోహన్‌బాబు మంగళవారం ప్రకటనలో ఆరోపించారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్, ఆర్డీఓకు ఫిర్యాదు చేశానని తెలిపారు.

ఏడు గ్యాస్ సిలిండర్ల స్వాధీనం

ధర్మవరం, ఆగస్టు 5(ఆంధ్రజ్యోతి): వ్యాపార నిమిత్తం నిల్వ ఉంచిన ఏడు గృహ అవసరాల గ్యాస్ సిలిండర్లను స్వాధీనం చేసుకున్నట్లు విజిలెన్స్ ఎస్ఐ వెంకటప్రసాద్ తెలిపారు. ఉమ్మడి జిల్లా విజిలెన్స్ ఎస్పీ వైబీపీటీప ప్రసాద్ ఆదేశాల మేరకు పట్టణంలోని రంగా థియేటర్ పక్కన ఉన్న ఓ దుకాణంలో ఆ శాఖ ఎస్ఐ వెంకటప్రసాద్, సీఎస్‌డీటీ చెన్న కేశవనాయుడు, వీఆర్ఓ బాలకిశోర్ ఆకస్మికంగా మంగళవారం దాడులు చేశారు. ఈ దుకాణంలో అక్రమంగా నిల్వ ఉంచిన ఏడు ఎల్‌పీజీ గ్యాస్ సిలిండర్లను స్వాధీనం చేసుకుని రెవెన్యూ అధికారులకు అప్పగించి, షాపు యజమానిపై కేసు నమోదు చేశామని ఎస్ఐ తెలిపారు.

'తల్లిపాలే బిడ్డకు శ్రీరామరక్ష'



ఎన్పీ కుంటలో ర్యాలీ నిర్వహిస్తున్న అంగన్‌వాడీలు

(ఆంధ్రజ్యోతి, న్యూస్ నెట్‌వర్క్)

తల్లిపాలే బిడ్డకు శ్రీరామ రక్ష అని ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ తిప్పేంద్రనాయక్ పేర్కొన్నారు. స్థానిక ఏరియా ప్రభుత్వాస్పత్రిలో మంగళవారం తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా సూపరింటెండెంట్ తిప్పేంద్రనాయక్ తల్లిపాల ప్రాముఖ్యత గురించి వివరించారు. తల్లిపాలే బిడ్డకు శ్రేష్ఠమని, బిడ్డల వ్యాధినిరోధక శక్తిపెరగాలంటే తల్లిపాలే ముఖ్యమన్నారు. కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యులు నజీర్, మాధవి, శైలజ, సురేశ్‌నాయక్, శ్రావణి, శ్వేత, ప్రియ, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ వాణి తదితరులు పాల్గొన్నారు. అలాగే తాడిమర్రిలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ లలితమ్మ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కార్యకర్తలు ర్యాలీ నిర్వహించారు. అంగన్‌వాడీ సిబ్బంది జయలక్ష్మి, హరిత, అలివేలమ్మ, నాగలక్ష్మి పాల్గొన్నారు. కదిరి రూరల్ పరిధిలోని మల్లయ్య గారి పల్లిలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ నిహారిక ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాల సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. అంగన్‌వాడీ కార్యకర్తలు రామలక్ష్మి, ఆయా, పిల్లలు, తల్లులు, బాలింతలు పాల్గొన్నారు. నంబుల పూలకుంటలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ నరసమ్మ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. అంగన్‌వాడీ కార్యకర్తల సావిత్రి, ఆయాల చంద్రకళ, తల్లులు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు. మండలకేంద్రమైన తలుపుల లోని ప్రకాష్‌నగర్ అంగన్‌వాడీ కేంద్రం ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీఓ రాధిక మాట్లాడుతూ బిడ్డకు రెండేళ్ల వయస్సు వచ్చే వరకు అదనపు ఆహారంతో పాటు తల్లిపాలు తాగించాలని సూచించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు దీప, అలివేలమ్మ, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు, తల్లులు, పిల్లలు, గర్భిణులు పాల్గొన్నారు.

'ప్రజల ఆరోగ్యానికి ఇబ్బంది కలిగిస్తే సహించం'

బత్తలపల్లి, ఆగస్టు 5(ఆంధ్రజ్యోతి): ప్రజల ఆరోగ్యానికి ఇబ్బంది కలిగిస్తే ఉపేక్షంచమని కూటమి నాయకులు తెలిపారు. మండలపరిధిలోని దంపెట్ల గ్రామ సమీపంలో బయో మెడికల్ వ్యర్థాల నిర్వీర్య కేంద్రాన్ని మంగళవారం వారు పరిశీలించారు. ఆసుపత్రులలోని వ్యర్థాలను ఈ కేంద్రానికి తీసుకొచ్చి దహనం చేయడం వల్ల దంపెట్ల గ్రామంలోకి తీవ్ర దుర్వాసన వస్తోందని గ్రామస్థులు కూటమి నాయకులకు ఫిర్యాదు చేశారు. స్పందించిన మంత్రి కార్యాలయ ఇన్‌చార్జ్ హరీష్‌బాబు, టీడీపీ మండల కన్వీనర్ నారాయణరెడ్డి ఆ కేంద్రాన్ని పరిశీలించారు. అక్కడి సిబ్బందితో చర్చించారు. ఈ విషయన్ని మంత్రి సత్యకుమార్ దృష్టికి తీసుకెళ్లి, పూర్తి స్థాయి విచారణ జరిపి చర్యలు తీసుకుంటామన్నారు.

వైసీపీ నుంచి జనసేనలోకి చేరిక



జనసేనలో చేరినవారితో ఆ పార్టీ నాయకులు

కదిరి అర్బన్, ఆగస్టు 5(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలు మంగళవారం జనసేన పార్టీలో చేరారు. నియోజకవర్గ ఇన్‌చార్జ్ భైరవప్రసాద్ ఆధ్వర్యంలో అనంతపురంలోని జనసేన పార్టీ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు టీసీ వరుణ్ సమక్షంలో పార్టీలో చేరారు. వారికి ఆయన పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. జనసేనలో చేరిన వారిలో తుమ్మల రవీంద్ర, సోమశేఖర్, పసుపులేటి శ్రీనివాసులు, పూల లక్ష్మీపతి, చక్రపాణి, వసుంధరా, కల్పన తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో శివశంకర్, చిన్నప్పరెడ్డి, అనసూయమ్మ, చౌదరి తదితరులు పాల్గొన్నారు.

స్మార్ట్ మీటర్లు వద్దు - విద్యుత్ చార్జీలు పెంచొద్దు

● విద్యుత్ శాఖ కార్యాలయాల ఎదుట వామపక్షాల ధర్నా



ధర్మవరంలో ధర్నా చేస్తున్న సీపీఎం, సీపీఐ నాయకులు

ధర్మవరం, ఆగస్టు5(ఆంధ్రజ్యోతి): స్మార్ట్ మీటర్లు బిగించరాదని, విద్యుత్ చార్జీలు పెంచరాదని వామపక్ష నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సీపీఎం, సీపీఐ, సీఐటీయూ ఆధ్వర్యంలో మంగళవారం ట్రాన్స్‌కో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ... స్మార్ట్ మీటర్లు బిగించడాన్ని ఎన్నికల మునుపు ప్రతిపక్షంలో ఉన్న కూటమి నాయకులు వ్యతిరేకించి, ఇప్పుడు వారి పాలనలో అమలు చేస్తుండడం దారుణమ న్నారు. అలాగే ప్రతినెల విద్యుత్‌పై సర్దుబాటు చార్జీల పేరుతో ప్రజలపై మోయలేని బారాలను ప్రభుత్వం మోపిందన్నారు. ఇలాంటి ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించాలని డిమాండ్‌చేశారు. అనంతరం ఏడీ, ఏఈలకు వినతిపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ఏపీ రైతుసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జంగాలపల్లి పెద్దన్న, సీపీఎం నాయకులు ఎస్‌హెచ్‌బాషా, మారుతి, సీపీఐ నాయకులు రవికుమార్, రమణ, సీఐటీయూ నాయకులు జేవీ రమణ, అ యూబ్‌ఖాన్, ఎల్ ఆదినారాయణ, హరి, ఖాదర్‌బాషా, వెంకటస్వామి, సు బ్రహ్మణ్యం, జబీవుల్లా, అబ్బాస్, ఏఐవైఎఫ్ నాయకులు రాజా పాల్గొన్నారు.

● నల్లచెరువు: సీపీఎం రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీరాములు ఆధ్వర్యంలో సీపీఎం నాయకులు మంగళవారం స్థానిక సబ్‌స్టేషన్ వద్ద నిరసన తెలిపారు. విద్యుత్ అధికారులకు వినతిపత్రం అందించారు.

● నల్లమాడ: మండలంలోని నల్లశింగయ్యగారిపల్లి సమీపంలోని విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద సీపీఐ నాయకులు నిరసన తెలిపారు. విద్యుత్ అధికారులకు వినతిపత్రం అందించారు. నాయకులు నాగేంద్ర, గంగాధర్, రాజు, కేశప్ప, నారాయణస్వామి, రామప్ప తదితరులు పాల్గొన్నారు.

● నంబులపూలకుంట: స్మార్ట్ మీటర్లు వద్దని సీపీఎం, రైతు సంఘం నాయకులు స్థానిక వ్యవసాయ కార్యాలయంలో సిబ్బందికి వినతిపత్రం అందించారు. పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలని డిమాండ్ చేశారు.నాయకులు రామక్రిష్ణారెడ్డి, స్వామిరెడ్డి, చిన్నమల్లిరెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, బాలచంద్ర, గంగులప్ప తదితరులు పాన్నారు.

● తనకల్లు: మండలంలోని కోటూరు విద్యుత్ సబ్ స్టేషన్ ఎదుట రైతు సంఘం, సీపీఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. సబ్‌స్టేషన్ అధికారులకు వినతిపత్రం అందించారు. రైతు సంఘం నాయకులు శివన్న, రమణ, బాబ్‌జాన్, వీరనారాయణ, సీపీఎం నాయకులు పాల్గొన్నారు.

● బత్తలపల్లి: మండల కేంద్రంలోని విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద సీపీఐ నాయకులు ధర్నా చేసి, అధికారులకు వినతిపత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పీ4 సమావేశానికి హాజరైన ఎమ్మెల్యే



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే కందికుంట, అధికారులు

కదిరి, ఆగస్టు 5(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న పి -4 సమావేశానికి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్, ఆర్డీఓ వీవీఎస్ శర్మ హాజరయ్యారు. మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో ముఖ్యమంత్రి పీ4 గురించి వివరించారు. పేద కుటుంబాలను దత్తత తీసుకోవడం వల్ల అవి బంగారు కుటుంబాలుగా తయారవుతారన్నారు. కదిరి నియోజకవర్గం లో తొమ్మిది వేల వరకు బంగారుకుటుంబాలకు ఎంపికైనట్లు అధికారులు తెలిపారు. ఈ సమావేశంలో నియోజకవర్గంలోని తహసీల్దార్లు, ఎంపీడీఓలు, ఈఓఆర్డీలు పాల్గొన్నారు.

జర్నలిస్టుల సమస్యలపై వినతి

ధర్మవరం, ఆగస్టు 5(ఆంధ్రజ్యోతి): జర్నలిస్టుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు జీవీ నారాయణ, ధర్మవరం డివిజన్ కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జానపాటి మోహన్, జాంపుల అజయ్‌నాయుడు డిమాండ్‌చేశారు. ఈ మేరకు మంగళవారం ధర్మవరం సబ్‌డివిజన్ పరిదిలోని ఏపీయూడబ్ల్యూజే నాయకులు ఆర్డీఓ కార్యాలయం ఏఓ కలిజన్‌కుప్రాను కలిసి వినతిపత్రం అందజేశారు. అదేవిధంగా సబ్ డివిజన్ పరిధిలోని బత్తలపల్లి, ముదిగుబ్బ, తాడిమర్రి, చెన్నేకొత్త పల్లి, కనగానపల్లి, రామగిరి మండలాల్లో జర్నలిస్టులు స్థానిక తహసీల్దార్లకు వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ధర్మవరం పట్టణంలో ప్రెస్‌క్లబ్ నిర్మాణానికి స్థలాన్ని కేటాయించాలని కోరారు. జర్నలిస్టులకు ఇంటిస్థలాల మంజూరు చేసి ఇళ్ల నిర్మాణాలకు చర్యలు తీసుకోవాలన్నారు. అక్రిడిటేషన్ మంజూరుపై ఆంక్షలు ఎత్తివేసి ఎటువంటి జాప్యం లేకుండా వర్కింగ్ జర్నలిస్టులకు సత్వరమే అక్రిడిటేషన్ కార్డులు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్‌చేశారు.

అక్రమంగా మట్టి తరలిస్తే చర్యలు: తహసీల్దార్

ఆంధ్రజ్యోతి స్పందన

ధర్మవరం రూరల్, ఆగస్టు 5(ఆంధ్రజ్యోతి): మండలంలో ఎక్కడైనా అనుమతులు లేకుండా మట్టిని తరలిస్తే చర్యలు తీసు కుంటామని, వాహనాలను సీజ్‌చేసి జరిమానాలు విధిస్తామని తహసీల్దార్ సురేష్‌బాబు హెచ్చరించారు. ఆంధ్రజ్యోతిలో మంగళ వారం 'మట్టి బకాసురుల బరితెగింపు, కొండ గుట్టలను కొల్లగొడుతున్న వైనం' అనే కథనం ప్రచురితమైన విషయం తెలిసిందే. దీనిపై స్పందించిన తహసీల్దార్ వెంటనే ఏయే గ్రామాల్లో అక్రమంగా మట్టిని తోలుతున్నారో వెంటనే విచారణ చేసి ఆ వాహనాలపై చర్యలు తీసుకోవాలని గ్రామ వీఆర్ఓలు, సిబ్బందిని ఆదేశించారు. మల్లాకాల్వ వద్ద మట్టితో వస్తున్న ఓ టిప్పర్ వాహనాన్ని ఆపి తహసీల్దార్ దృష్టికి తీసుకెళ్లారు. ఆ వాహనానికి 25వేలు జరిమానా విధించారు.

బస్‌స్టాప్ ఏర్పాటుకు స్థల పరిశీలన



స్థలాన్ని పరిశీలిస్తున్న అధికారులు

ముదిగుబ్బ, ఆగస్టు 5 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని కస్తూర్బా స్కూల్ కాలనీ వద్ద ప్రయాణికుల సౌకర్యార్థం అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ బస్సులు నిలిపే విధంగా ఆ ప్రాంతంలో బస్ షెల్టర్ ఏర్పాటు చేసేందుకు నేషనల్ హైవే అధికారులు మంగళవారం పరిశీలించా రు. ఎన్‌హెచ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సుధాకర్ రెడ్డి, డివిజనల్ ఇంజనీర్ నాగరాజు, జాతీయ మానవ హక్కుల కౌన్సిల్ దక్షిణ రాష్ట్రాల గౌరవాధ్యక్షుడు బాసినేని వెంగమేష్ చౌదరి ముదిగుబ్బలోని అనంతపురం - చెన్నై జాతీయ రహదారి పక్కన ఉన్న కస్తూర్బా స్కూల్ కాలనీ ప్రాంతంలో స్థలాన్ని పరిశీలించారు. స్థానిక కస్తూర్బా స్కూల్ కాలనీ వద్ద బస్‌స్టాప్ ఏర్పాటు చేయాలని ఇటీవల వెంగమేష్ చౌదరి ఆర్టీసీ రీజనల్ డిప్యూటీ మేనేజర్ మధు సూదన్‌ను కలిసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆర్టీసీ అధికారులు ఇక్కడ బస్సులు నిలపడానికి అనుయతి ఇవ్వడంతో సంబంధిత అధికారులు స్థలాన్ని పరిశీలించారు.

చెరువులకు హంద్రీనీవా నీరిచ్చేందుకు చర్యలు

ముదిగుబ్బ, ఆగస్టు 5(ఆంధ్రజ్యోతి): ముదిగుబ్బ మండలంలోని చెరువులు, కుంటలకు హంద్రీనీవా కాలువ నుంచి నీరు అందించేందుకు హంద్రీనీవా కాలువ ఇంజనీర్లు ప్రాథమిక సర్వే చేపట్టారు. హంద్రీనీవా డీఈఈ ప్రసాద్, ఏఈఈఈ షబానా, మైనర్ ఇరిగేషన్ ఏఈ గురు ప్రసాద్, టీడీపీ మండల క్లస్టర్ ఇన్‌చార్జ్ తుమ్మల మనోహర్ పాల్గొన్నారు. వారు మంగళవారం హంద్రీనీవా కాలువ నుంచి మల్లమ్మ కొట్టాల, ఎస్ఎస్‌పీ కొట్టాల సమీపంలో ప్రాథమిక సర్వే చేశారు. మైనర్ ఇరిగేషన్ ఇంజనీర్‌లతో చర్చించి నివేదికను పైస్థాయి అధికారులకు పంపనున్నట్లు తెలిపారు.

పాఠశాల వద్ద ప్రహరీ స్థల పరిశీలన

గాండ్లపెంట, ఆగస్టు 5(ఆంధ్రజ్యోతి) :మండలంలోని కటారుపల్లి జిల్లా పరిషత్ పాఠశాల వద్ద ప్రహరీని ట్రైనీ ఎస్ఐ రవికుమార్ మంగళవారం పరిశీలించారు. పాఠశాల ఆవరణంలో గతంలో చేపట్టిన ప్రహరీ నిర్మాణాన్ని... తనకు స్థలం ఉందని ఓ బయటి వ్యక్తి అడ్డుకున్నాడు. అతడితో ఎస్ఐ రవికుమార్, హెచ్‌ఎం సరళ చర్చించారు. స్థలంపై మూడు రోజుల్లో ఏ విషయం చెబుతామన్నారు. వారితో పాటు గ్రామస్థులు హరినాథ్‌రెడ్డి, దాసిరెడ్డి, తంగా వేణుగోపాల్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, ఉపాధ్యాయులు విశ్వనాథ్‌రెడ్డి, పాఠశాల కమిటీ చైర్మన్ మాధవి తదితరులు పాల్గొన్నారు.

నిర్మించారు.. వదిలేశారు



గొల్లవారిపల్లి సమీపంలో నీరు లేకుండా ఉన్న పశువుల తొట్టె

తనకల్లు, ఆగస్టు 5(ఆంధ్రజ్యోతి): మండలపరిధిలోని గొల్లవారి పల్లి సమీపంలో ఉపాధి నిధులతో పశువుల దాహార్తిని తీర్చడానికి నీటి తొట్టెలు నిర్మించారు. అయితే నిర్మాణం చేపట్టిన కాంట్రాక్టర్ తరువాత తన కేమీ సంబంధం లేదని అలాగే వదిలేశారు. మరి ఆ తొట్టెలకు నీటి సౌకర్యం ఎవరు కల్పిస్తారో తెలియక పశువుల కాపర్లు ఇబ్బందులు పడుతున్నారు. తమ కోరిక మేరకు పశువుల తొట్టెలు నిర్మించిన అధికారులు తరువాత వాటలో నీటిని నింపడం మరిచారని ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి వివిధ గ్రామాల్లో నిర్మించిన పశువుల నీటి తొట్టెలు వృథాకాకుండా నీటితో నింపి, పశువుల దాహార్తి తీర్చాలని ప్రజలు కోరుతున్నారు.

పంచాయతీ అధికారుల దాడులు

ప్లాస్టిక్ వస్తువులు స్వాధీనం



స్వాధీనం చేసుకున్న ప్లాస్టిక్ వస్తువులు

గోరంట్ల, ఆగస్టు 5(ఆంధ్రజ్యోతి): పట్టణంలో ప్లాస్టిక్ కవర్లు, గ్లాసులు విక్రయిస్తున్న వ్యాపార సముదాయాలపై మేజర్ పంచాయతీ అధికారులు మంగళవారం దాడులు నిర్వహించారు. పంచాయతీ ఈఓ సుబ్రహ్మణ్యం, గుమస్తా సాయిసంజయ్, సిబ్బంది దుకాణాల్లో సోదాలు నిర్వహించారు. మద్యం దుకాణాలు, బెల్టుషాపుల వద్ద దుకాణాల్లో పెద్ద ఎత్తున ప్లాస్టిక్ గ్లాసుల బ్యాక్సలను స్వాధీనం చేసుకున్నారు. ఇతర దుకాణాల్లో ప్లాస్టిక్ కవర్లను స్వాధీనం చేసుకుని చివరిగా హెచ్చరించారు. ఎస్సీకాలనీలో ముజబేర్ రహమాన్ ప్లాస్టిక్ కవర్లు విక్రయిస్తున్నాడన్న సమాచారంతో సోదా చేసి వాటిని స్వాధీనం చేసుకుని రూ.రెండువేల జరిమానా విధించారు. అంతేకాకుండా వాటిని సరఫరా చేస్తున్న హిందూపురం హోల్‌సెల్ వ్యాపారిని ఫోన్‌ద్వారా అధికారులు మందలించారు. దాదాపు రూ.30వేల విలువల చేసే ప్లాస్టిక్‌గ్లాస్లులు, కవర్లు స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు తెలిపారు.

బురదలో చిక్కుకున్న స్కూల్ వ్యాన్

ఇబ్బందిపడ్డ విద్యార్థులు



స్కూల్ వ్యాన్‌ను తోస్తున్న విద్యార్థులు

రొద్దం, ఆగస్టు 5(ఆంధ్రజ్యోతి): గుట్టూరు సమీపంలో ప్రైవేట్ స్కూల్‌వ్యాన్ బురదలో ఇరుక్కుని విద్యార్థులు ఇబ్బందిపడ్డారు. రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు రోడ్డు బురదమయంగా మారింది. మంగళవారం ఉదయం 8.30గంటలకు కొత్తూరువద్ద స్కూల్‌వ్యాన్ బురదలో చిక్కుకుంది. దీంతో విద్యార్థులు బురదలో దిగి వ్యాన్ తోయడానికి నానా ఇబ్బందులు పడ్డారు. రోడ్డు పనులు అర్ధంతరంగా ఆగిపోవడంతో బురదగుంటగా ఏర్పడిందని గ్రామస్థులు అంటున్నారు. స్కూల్ వ్యాన్ తోయడానికి గ్రామస్థులు సాయపడ్డారు. అధికారులు, ప్రజాప్రతినిధులు రోడ్డుకు తాత్కాలిక మరమ్మతులు చేయాలని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు కోరుతున్నారు.

బూదిలి సహకార బ్యాంకుకు పురస్కారం



పురస్కారం అందుకుంటున్న శంకర్‌రెడ్డి, అన్వర్‌సాబ్

గోరంట్ల, ఆగస్టు 5 (ఆంధ్రజ్యోతి): మండలంలోని బూదిలి సహకార బ్యాంకుకు ఉత్తమ సేవా పురస్కారం లభించింది. విజయవాడలో ఆప్కాబ్ 62వ వ్యవస్థాపక దినోత్సవాన్ని సోమవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి అచ్చెన్నాయుడు ఉత్తమ సేవలు అందించిన సహకార సంఘాలకు అవార్డులు అందించారు. ఇందులో భాగంగా బూదిలి సహకార సంఘ చైర్మన్ రామనపల్లి శివశంకర్‌రెడ్డి, సీఈఓ అన్వర్‌సాబ్‌లు పురస్కారాన్ని మంత్రి చేతుల మీదుగా అందుకున్నారు.

నాయకుల చిత్రపటాలకు క్షీరాభిషేకం



క్షీరాభిషేకం చేస్తున్న రైతులు, టీడీపీ నాయకులు

పరిగి, ఆగస్టు 5(ఆంధ్రజ్యోతి): ఇటీవల అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతుల ఖాతాల్లోకి రూ.7వేలు జమకావడంతో మండలంలోని నర్సాపురం సచివాలయంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ, సీఎం చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. ఏళ్లుగా పంటలు పెడుతూ నష్టపోతున్న తమను ఆదుకునేందుకు ఖాతాల్లో డబ్బు జమచేయడం హర్షనీయమన్నారు. కార్యక్రమంలో కన్వీనర్ గోవిందరెడ్డి, టీడీపీ నాయకులు తిరుమలేష్, గోవిందరెడ్డి పాల్గొన్నారు.

నేడు జేడీఎస్ ఆధ్వర్యంలో ఆందోళన

పావగడ, ఆగస్టు 5(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వ పరిపాలనకు వ్యతిరేకంగా జేడీఎస్ ఆధ్వర్యంలో బుధవారం ఆందోళన చేపట్టనున్నట్లు తాలూకా అధ్యక్షుడు ఎన్ఈ ఈరన్న మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11గంటలకు ఆర్ అండ్‌బీ గెస్ట్‌హౌస్ నుంచి ర్యాలీగా వెళ్లి అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలువేసి అనంతరం తహసీల్దార్ కార్యాలయానికి చేరుకోవడం జరుగుతుందన్నారు. అక్కడ ఆందోళన ఉంటుందని, నాయకులు, కార్యకర్తలు తరలివచ్చి ఆందోళనలో పాల్గొనాలని సూచించారు.

ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు



నల్లచెరువు, ఆగస్టు 5 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని పాల పాటి దిన్నె ఆంజనేయ స్వామికి శ్రావణ మంగళ వారం సందర్భంగా ప్ర త్యేక పూజలు నిర్వహిం చారు. పలువురు భక్తులు స్వామిని దర్శించుకుని ముక్కులు తీర్చుకున్నారు. భక్తులకు ఆలయ అర్చకులు తీర్థప్రసాదాలు అందించారు.

ఉచిత విద్యుత్‌తో చేనేతలకు ఊరట

నేతన్నల్లో ఆత్మస్థైర్యం నింపిన ప్రభుత్వం



మంత్రి సవితకు సన్మానం చేస్తున్న చేనేతలు (ఫైల్)

సోమందేపల్లి, ఆగస్టు 5(ఆంధ్రజ్యోతి): ఎప్పుడెప్పుడా అని చేనేతలు ఎదురుచూస్తున్న ఉచిత విద్యుత్ పథకాన్ని ఎట్టకేలకు ప్రభుత్వం ప్రకటించింది. ఆగస్టు 1 నుంచి ఉచిత విద్యుత్ పథకం అమలులోకి వచ్చినా సీఎం చంద్రబాబునాయుడు జాతీయ చేనేతల దినోత్సవం సందర్భంగా ఆగస్టు 7న అధికారికంగా ప్రకటించనున్నారు. సోమందేపల్లిలో 2వేలకు పైగా మరమగ్గాలు, 500కుపైగా చేతిమగ్గాలున్నాయి. దాదాపు 4వేల మంది కార్మికులు పరిశ్రమపై ఆధారపడి ఉన్నారు. ప్రత్యక్షంగా పరోక్షంగా 10వేల మంది ఉపాధి పొందుతున్నారు. వ్యవసాయం తరువాత అతిపెద్దపరిశ్రమ అయిన చేనేత పరిశ్రమకు చేయూతనందించే ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ముందు చెప్పిన విధంగానే చేతిమగ్గాలకు 200యూనిట్లు మరమగ్గాలకు 500యూనిట్లు విద్యుత్ ప్రకటించడంతో నేతన్నలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే పలు సమస్యలతో సతమతమవుతున్న చేనేతరంగానికి జవసత్వాలు నింపినట్లైంది. దీనికి తోడు చేనేత జౌళిశాఖ మంత్రి సవిత చేనేతలను అన్నివిధాలా ఆదుకునేందుకు కృషిచేస్తున్నారు. గతయేడాది చేనేతల ఆత్మీయ సమావేశం ఏర్పాటుచేసి 120మందికి 90శాతం రాయితీతో పనిముట్లు అందజేశారు. అదేవిధంగా 35 వర్క్‌షెడ్లను మంజూరు చేయించారు. ఇటీవల స్పౌస్ పెన్షన్ల పంపిణీలో పాల్గొన్న ఆమె త్వరలో 65 వర్క్‌షెడ్లు, 127 మందికి సబ్సిడీతో పనిముట్లను అందజేయనున్నట్లు తెలిపారు. రూ.2కోట్లతో అతి త్వరలో చేనేత క్లస్టర్‌ను ఏర్పాటుచేయబోతున్నట్లు ప్రకటించారు. దీంతో కొత్త డిజైన్లతో చీరలు నేయడంలో చేనేతలకు తర్ఫీదునియడంతోపాటు 300మంది కార్మికులకు పని లభించనుంది. ఈ దిశలో సోమందేపల్లికి చెందిన చేనేతలు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. మంత్రి సవితను సత్కరించారు. చేనేత రంగాన్ని ఆదుకునేందుకు ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను వారు అభినందిస్తూ ఆనందం వ్యక్తం చేశారు. గత వైసీపీ హయాంలో నేతన్న నేస్తం కింద రూ.24వేలు అందించిన వైసీపీ ప్రభుత్వం అది కొందరికే అందిందని వారు అంటున్నారు. గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా ముడిసరుకుల ధరలు అధికమయ్యాయని అంటున్నారు. మార్కెట్‌లో చీరలగిట్టుబాటు ధరలేక నష్టాలు చవిచూడాల్సి వచ్చిందని, ఈ దిశలో చాలా మంది విసిగివేసారి మగ్గం పని వదిలేసి వలస వెళ్లారన్నారు. దినకూలీలుగా, బేల్దార్‌లుగా, కియా అనుబంధ పరిశ్రమలో కార్మికులుగా ఉంటున్నారని అంటున్నారు. కూటమి ప్రభుత్వం కొలువుతీరిన అనంతరం చేనేతరంగానికి కొత్తఊపిరి వచ్చిందని పేర్కొన్నారు.

చేనేత పరిశ్రమకు కొత్త ఊపిరి



ఉచిత విద్యుత్ పథకం చేనేత పరిశ్రమకు కొత్త ఊపిరి అందించింది. దీంతో నేతన్నలకు ఆర్థికభారం తగ్గి ఊరటలభించింది. వర్క్‌షెడ్లు, పనిముట్లు అందించడంతో పాటు నేతన్నల్లో ప్రభుత్వం ఆత్మస్థైర్యం నింపి పరిశ్రమను ఆదుకోవడానికి పథకాలు ప్రవేశపెట్టడం అభినందనీయం. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి సవితకు చేనేతల తరుపున కృతజ్ఞతలు తెలుపుతున్నాను.

-సీసీ హరి, తొగటవీరక్షత్రియ సంఘం అధ్యక్షుడు, సోమందేపల్లి

ఉచిత విద్యుత్ చేనేతల పాలిట వరం



చేతిమగ్గాలు, మరమగ్గాలకు ఉచిత విద్యుత్ పథకం ద్వారా ఎంతో లబ్ధి చేకూరుతుంది. అలాగే 50ఏళ్లు నిండిన నేతన్నకు పింఛన్, ప్రమాదబీమా అందించాలి. చేనేత క్లస్టర్‌ను త్వరగా ఏర్పాటుచేసి నేతన్నలను ఆదుకోవాలి. ముడిసరుకుల ధరలు తగ్గించి పెట్టుబడి సాయం అందించాలి.

-రాజగోపాల్, సీపీఐ పట్టణ కార్యదర్శి, సోమందేపల్లి

భారీ వర్షం.. ఇళ్లలోకి నీరు



లేపాక్షిలో ఇళ్ల మధ్య వర్షపునీరు

లేపాక్షి, పరిగి, ఆగస్టు 5 (ఆంధ్రజ్యోతి): మండల వ్యాప్తంగా మంగళవారం కురిసిన భారీ వర్షానికి రోడ్లన్నీ జలమయమయ్యాయి. లేపాక్షిలోని నంది వెనుకాల బొమ్మలాటల ఇళ్లలోకి భారీ వరద నీరు చేరింది. దీంతో ఇళ్లలోని వస్తువులన్నీ తడిసి ముదయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇళ్లవద్ద సరైన రోడ్లు, డ్రైనేజీలు లేకపోవడంతో వర్షాకాలం మొత్తం ఇలాంటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. పలుమార్లు రాజకీయ నాయకుల దృష్టికి తీసుకెళ్లినా లాభంలేకుండాపోయిందన్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు డ్రైనేజీలు ఏర్పాటుచేసి వరదనీటి నుంచి తమకు విముక్తి కలిగించాలని కోరుతున్నారు.

పరిగి మండల కేంద్రంలోని గొల్లపల్లి గ్రామంలో సోమవారం రాత్రి కురిసిన వర్షానికి ఇళ్లలోనీరు ప్రవహించాయి. డ్రైనేజీ సమస్య ఉండటంతో వర్షం, మురుగునీరు ఇళ్లల్లోకి వస్తోందని స్థానికులు అంటున్నారు. పారిశుధ్య కార్మికులు డ్రైనేజీని శుభ్రం చేసేలా చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

పావగడ: పట్టణ వ్యాప్తంగా మంగళవారం సాయంత్రం వర్షం కురిసింది. దీంతో పట్టణవాసులు, రైతులు హర్షం వ్యక్తంచేశారు.



పరిగిలో ఇంట్లోకి చేరిన వర్షపు నీరు

ఘనంగా చౌడేశ్వరీ దేవి ఊరేగింపు



చౌడేశ్వరీ అమ్మవారిని ఊరేగిస్తున్న గ్రామస్థులు

గోరంట్ల, ఆగస్టు 5(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో వెలసిన చౌడేశ్వరీదేవికి మంగళవారం రైతులు ప్రత్యేక పూజలు చేశారు. అదును దాటినా వర్షం కురవకపోవడంతో అమ్మవారి కరుణకోసం ఉత్సవ విగ్రహాన్ని పురవీధుల్లో ఊరేగించారు. ప్రస్తుతం వర్షాలు పడుతున్నాయనీ, మొక్కు మేరకు ఊరేగింపు నిర్వహించినట్లు రైతులు పేర్కొన్నారు.

'రాజ్యాంగ సంరక్షణకు సిద్ధం కావాలి '

పావగడ, ఆగస్టు 5(ఆంధ్రజ్యోతి): అంబేడ్కర్ రచించిన భారత రాజ్యాంగంపై ప్రజల్లో చైతన్యం కలిగించాలని కర్ణాటక జనశక్తి, సంవిధాన సంరక్షణ సభ్యులు రామక్రిష్ణ, ఇందిరమ్మ తెలిపారు. మంగళవారం ఆర్‌అండ్‌బీ గెస్ట్‌హౌస్‌లో దళిత నాయకులు, స్వచ్ఛంద సేవాసంస్థల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. దేశానికి స్వాతంత్య్రం వచ్చినా దళితులను నేటికీ అన్ని రంగాల్లో అణచివేస్తున్నారన్నారు. వాటిని అధిగమించాలంటే దళితులు రాజకీయంగా ఎదగాలన్నారు. సమావేశంలో దీపిక మరలూరు, సికే తిప్పేస్వామి, పెద్దన్న, వల్లూరు నాగేష్, జీవిక నరసింహమూర్తి, హనుమంతరాయ, తిమ్మప్ప, లక్ష్మీ పాల్గొన్నారు.

మెస్ చార్జీలు పెంచాలి: ఏఐఎస్‌ఎఫ్

హిందూపురం, ఆగస్టు 5(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ వసతి గృహాల్లో ఉంటున్న విద్యార్థులకు మెస్, కాస్మొటిక్ చార్జీలు పెంచాలని ఏఐఎస్‌ఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం తహసీల్దార్ వెంకటేశులుకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. హిందూపురంలో ప్రభుత్వ బీసీ బాలికల కళాశాల వసతిగృహం సొంతంగా నిర్మించాలన్నారు. శిథిలావస్థకు చేరుకున్న ప్రభుత్వ వసతిగృహాలు మరమ్మతులు చేయించాలన్నారు. కేజీబీవీ గురుకుల మోడల్ హాస్టల్‌లో ఖాలీగా ఉన్న టీచర్ పోస్టులను భర్తీచేయాలన్నారు. కార్యక్రమంలో ఏఐఎస్‌ఎఫ్ నాయకులు నరసింహమూర్తి, శ్రీనివాస్, శివ, తేజ, గౌరీశంకర్, గిరీష్, గోవర్ధన్, కార్తీక్ పాల్గొన్నారు.

సీఎంను కలిసిన హజ్ కమిటీ సభ్యుడు



చంద్రబాబుతో బాబా ఫక్రుద్దీన్

హిందూపురం, ఆగస్టు 5(ఆంధ్రజ్యోతి): సీఎం చంద్రబాబునాయుడును హజ్‌కమిటీ సభ్యుడు బాబాఫక్రుద్దీన్ (డైమండ్ బాబా) కలిశారు. మంగళవారం ముఖ్యమంత్రి కార్యాలయంలో హజ్‌కమిటీ సభ్యుడు కలిసి చిత్తూరు, అనంతపురం జిల్లాల్లో హాజీలకు రూ.లక్ష సబ్సిడీ ఇవ్వాలని కోరారు. విజయవాడలో హజ్‌హౌస్ కట్టాలని కోరారు. దీనికి సీఎం సానుకూలంగా స్పందించారన్నారు.

స్వాతంత్ర్య దినోత్సవ శిబిరానికి ఎంపిక



చక్రి

పెనుకొండ, ఆగస్టు 5(ఆంధ్రజ్యోతి): విజయవాడలో జరగనున్న స్వాతంత్ర్య దినోత్సవ శిబిరానికి పెనుకొండ పరిటాల శ్రీరాములు డిగ్రీ కళాశాల ఎన్‌సీసీ క్యాడెట్ చక్రి ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ కేశవరావు తెలిపారు. కళాశాల నుంచి స్వాతంత్ర్య దినోత్సవ శిబిరానికి ఎంపిక కావడం గర్వకారణమన్నారు.

గ్రామాలకు మహర్దశ



పనులను పరిశీలిస్తున్న టీడీపీ నాయకులు

పెనుకొండ టౌన్, ఆగస్టు 5(ఆంధ్రజ్యోతి): ఏళ్లుగా రోడ్డులేకుండా ఇబ్బందులు పడుతున్న పలు గ్రామాలకు మంత్రి సవిత చొరవతో మహర్దశ పట్టింది. రూ.80లక్షలతో కోనాపురం, కొండాపురం, మంగాపురం, వెల్లె గ్రామాలకు సీసీరోడ్లు, డ్రైనేజీ ఏర్పాటు చేస్తున్నారు. ఈ పనులను మంగళవారం కన్వీనర్ శ్రీరాములు, ఓబుళరెడ్డి, త్రివేంద్ర, కృష్ణమూర్తి, రమణమ్మ, పరిశీలించారు. ఎన్నోఏళ్లుగా రోడ్లు లేక ఇబ్బందులు పడుతున్నామని రోడ్డు ఏర్పాటు చేయడంతో మంత్రి సవితకు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.

శక్తి యాప్‌పై అవగాహన

హిందూపురం, ఆగస్టు5(ఆంధ్రజ్యోతి): పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వం తీసుకొచ్చిన శక్తియాప్‌ను సద్వినియోగం చేసుకోవాలని వన్‌టౌన్ పోలీసులు కోరారు. పట్టణంలోని మేళాపురంలోని దీప్తి పాఠశాలలో శక్తియాప్‌పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భగా కానిస్టేబుల్ సుధాకర్, కొల్లప్ప, రమాదేవి మాట్లాడుతూ ప్రతి విద్యార్థిని శక్తియాప్‌పై అవగాహన కలిగి ఉండాలన్నారు.

'దౌర్జన్యాలను నిరసిస్తూ ర్యాలీ'

సోమందేపల్లి, ఆగస్టు 5(ఆంధ్రజ్యోతి): మహిళలపై టీడీపీ నాయకుల దౌర్జన్యాలను నిరసిస్తూ వైసీపీ జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీ పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఆడబిడ్డలపై జరుగుతున్న అఘాయిత్యాలు చూస్తుంటే మనం ఆంధ్రప్రదేశ్‌లోనే ఉన్నామా.. అరాచక పాలనలో ఉన్నామా.. అన్న సందేహం కలుగుతుందన్నారు. అనంతరం వాల్మీకి సర్కిల్‌లో ప్లకార్డులు ప్రదర్శించి నిరసన తెలిపారు.

విద్యుదాఘాతంతో వృద్ధుడి మృతి

గుడిబండ, ఆగస్టు 5(ఆంధ్రజ్యోతి): మండలంలోని హిరేతుర్పి గ్రామానికి చెందిన తిప్పన్న(70) విద్యుదాఘాతంతో మృతిచెందినట్లు వీఆర్‌ఓ త్యాగరాజు తెలిపారు. మంగళవారం తిప్పన్న మేకలను మేపేందుకు వెళ్లాడు. మల్బరీ షెడ్డువద్ద మేకలు మేపుతుండగా విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే మృతిచెందాడు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాజకుళ్లాయప్ప తెలిపారు.

సూచనలు పాటించండి: ఏఓ

హిందూపురం, ఆగస్టు 5(ఆంధ్రజ్యోతి): వ్యవసాయశాఖ అధికారుల సూచనలు పాటించి పంట సాగుచేయాలని ఏఓ సురేంద్రనాయక్ అన్నారు. మంగళవారం సంతేబిదునూరు, బేవనహళ్లిలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఓ మొక్కజొన్న, కందిపంటల్లో తీసుకోవాల్సిన సమగ్ర పంటల యాజమాన్యం పద్ధతులను వివరించారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి

గోరంట్ల, ఆగస్టు 5(ఆంధ్రజ్యోతి): జర్నలిస్టు దినోత్సవం సందర్భంగా తహసీల్దార్ మారుతికి సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని మంగళవారం అందించారు. ఏపీయూడబ్ల్యూజే జిల్లా ఉపాధ్యక్షులు ఈశ్వరయ్య ఆధ్వర్యంలో మండల జర్నలిస్టు తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లి సమస్యలు వివరించారు. కార్యక్రమంలో ఈశ్వరయ్య, మస్తాన్, గోవిందురెడ్డి, వెంకటేష్, లక్ష్మీనారాయణ, క్రిష్టప్ప ఉన్నారు.

గుడిబండ(ఆంధ్రజ్యోతి): సమస్యలు పరిష్కరించాలని రీసర్వే డీటీ రాంభూపాల్‌కు జర్నలిస్టులు వినతిపత్రం అందించారు. అనంతరం మాట్లాడుతూ పాత్రికేయుల పిల్లలకు కార్పొరేట్ కళాశాల, పాఠశాలల్లో విద్యనభ్యసించేందుకు అవకాశం కల్పించాలని కోరారు. కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు షబ్బీర్, నాగరాజు, శ్రీధర్, సన్నలింగప్ప పాల్గొన్నారు.

అంజన్న ఆలయాల్లో ప్రత్యేక పూజలు



ప్రత్యేక అలంకరణలో దక్షిణముఖ ఆంజనేయస్వామి

పెనుకొండ, ఆగస్టు 5(ఆంధ్రజ్యోతి): శ్రావణమాసం మంగళవారాన్ని పురస్కరించుకుని పట్టణంలోని వివిధ దేవాలయాల్లో ప్రత్యేక పూజలు జరిగాయి. ఊరువాకిలి ఆంజనేయస్వామి, వజ్రముష్టి ఆంజనేయస్వామి, దక్షిణముఖ ఆంజనేయస్వామి, మిట్ట ఆంజనేయస్వామి ఆలయంతోపాటు కాశీ విశ్వేశ్వరస్వామి, ఐముక్తేశ్వర స్వామి, ఘనగిరి సోమేశ్వరాలలో ఉదయం నుంచి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్చకులు నిర్వహించారు. అనంతరం తీర్థ ప్రసాదాల వినియోగం జరిగింది.

విద్యుత్ చార్జీలు తగ్గించాలి: సీపీఐ



నిరసన తెలుపుతున్న సీపీఐ నాయకులు

సోమందేపల్లి, ఆగస్టు 5(ఆంధ్రజ్యోతి): పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించి స్మార్ట్‌మీటర్లు తొలగించాలని సీపీఐ నాయకులు డిమాండ్ చేశారు. స్థానిక విద్యుత్‌శాఖ కార్యాలయం ఎదుట మంగళవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం ఆదానితో చేసుకున్న ఒప్పందంలో భాగంగా రూ.1.10వేల కోట్ల భారాన్ని ప్రజలపై మోపిందన్నారు. తాము అధికారంలోకి వస్తే ఒప్పందం రద్దుచేసి స్మార్ట్‌మీటర్లు బిగించనీయమని చంద్రబాబు మాట ఇవ్వడం జరిగిందన్నారు. ప్రభుత్వం కొలువుతీరిన తరువాత స్మార్ట్‌మీటర్లకు అనుమతినిచ్చిందన్నారు. వెంటనే స్మార్ట్ మీటర్లను అనుమతించవద్దని కోరారు. అనంతరం ఏఈ పరమేశ్వర్‌రెడ్డికి వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు బాలస్వామి, రాజగోపాల్, బాబాజాన్, చంద్రశేఖర్, శ్రీకాంత్, ఆంజనేయులు, అంజినమ్మ, గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

వాట్సాప్ గవర్నెన్స్‌పై అవగాహన



అవగాహన కల్పిస్తున్న టీడీపీ నాయకులు

పెనుకొండ, ఆగస్టు 5(ఆంధ్రజ్యోతి): మనమిత్ర వాట్సప్ గవర్నెన్స్ యాప్ గురించి పట్టణంలోని కొత్తపేటలో తెలుగుదేశం పార్టీ నాయకులు, సచివాలయ సిబ్బంది ఇంటింటికి వెళ్లి అవగాహన కల్పించారు. మనమిత్ర అనేది ఏపీలో బ్రాండ్ మోడల్ డిజిటల్ పాలనగా ప్రభుత్వం తీసుకొచ్చిందన్నారు. ఇది వాట్సాప్ మెసేజింగ్ ప్లాట్‌ఫాం ద్వారా పౌరులకు, ప్రభుత్వ సేవలను నేరుగా అందించే లక్ష్యంతో ప్రభుత్వం ప్రారంభించిందన్నారు. ఈ కార్యక్రమంలో 4వ వార్డు ఇన్‌చార్జి షౌకత్, పాలడుగు చంద్ర, సాయిప్రసాద్, కటిక కన్న, నూర్‌అహ్మద్, అయ్యప్ప పాల్గొన్నారు.

అగళి, (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో వాట్సప్ గవర్నెన్స్ ఏర్పాటు చేయడం ఆనందంగా ఉందని సింగిల్‌విండో మాజీ అధ్యక్షులు శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయులు రాఘవేంద్ర అన్నారు. మండల పరిధిలోని ఇరిగేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులు మంగళవారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో ఎక్కడా వాట్సప్ గవర్నెన్స్ చేపట్టలేదని, తొలుత మన రాష్ట్రంలోనే ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇది ప్రజలకు, విద్యార్థులకు ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మల్లేష్ పాల్గొన్నారు.

'తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కరం'



తల్లిపాల విశిష్టతను వివరిస్తున్న సూపర్‌వైజర్

అగళి, ఆగస్టు5(ఆంధ్రజ్యోతి): తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కరమని సూపర్‌వైజర్ లీలావతి సూచించారు. మండలంలో మంగళవారం సీడీపీఓ నాగమల్లేశ్వరి ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ లీలావతి తల్లిపాల ప్రాముఖ్యత, గర్భిణులకు సూచనలు, సలహాలు అందించారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ జయమ్మ, జ్ఞానేశ్వరి, అంగనవాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

అమరాపురం(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని నిద్రగట్ట గ్రామం మండల ప్రాథమిక పాఠశాలలో అంగన్‌వాడీ కార్యకర్తల ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు మంగళవారం జరిగాయి. ముఖ్యఅతిథిగా పంచాయతీ కార్యదర్శి ఈరన్న హాజరయ్యారు.

బాల్య వివాహంపై కేసు నమోదు

రొద్దం, ఆగస్టు 5(ఆంధ్రజ్యోతి): పంచాయతీ పరిధిలో బాల్య వివాహంపై కేసు నమోదైంది. బాల్య వివాహం జరుగుతోందని ఐసీడీఎస్ అధికారులు.. పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు ఇరువర్గాలను పిలిపించి కేసు నమోదు చేశారు.

తుమ్మల మారెమ్మకు ప్రత్యేక పూజలు

గుడిబండ, ఆగస్టు 5(ఆంధ్రజ్యోతి): మండలకేంద్రమైన గుడిబండలో వెలసిన తుమ్మల మారెమ్మ అమ్మవారికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రావణమాసం సందర్భంగా మంగళవారం అమ్మవారికి ప్రత్యేక పూలమాలలతో అలంకరించి విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

రైతులతో బ్యాంకులు కిటకిట

రొద్దం, ఆగస్టు 5(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం అన్నదాత సుఖీభవ నిధులను రైతుల ఖాతాల్లో జమచేయడంతో బ్యాంకులు కిటకిటలాడుతున్నాయి. మంగళశారం రొద్దం మండల పరిధిలోని బ్యాంకుల్లో నగదును డ్రా చేసుకోవడానికి రైతులు ఎగబడ్డారు. రైతుల ఖాతాలో డబ్బు జమకావడంతో వారి కళ్లలో ఆనందం వెల్లివిరిసింది.



రైతులతో కిటకిటలాడుతున్న రొద్దంలోని ఓ బ్యాంకు